ఇది ప్రజా సమస్యల... పరిష్కార సారథి

# ప్రభాత జాగృతి

ప్రజా చైతన్య.. రథ సారథి

www.prabhathajagruthi.com

సంపుటి : 00
సంచిక : 35
22. 10. 2025
బుధవారం

24 Karat ₹1,30,580
per kg ₹1,88,000



## రిపోర్టర్లు కావలెను

అనతి కాలంలోనే అశేష ప్రజాధరణ పొందిన ప్రభాత జాగృతి దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బ్యూరోలు, స్టాఫర్స్, రిపోర్టర్స్ జిల్లాల వారిగా అనుభవజ్ఞులైన

CONTACT US 97051 46268, 95503 99555





# పోలీస్ అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది

## సమాజానికి నమ్మకం, భరోసా

### విధి నిర్వహణలోఎందరో పోలీసుల ప్రాణార్పణం

- అమరులను సంస్మరించుకోవడం మన విధి
- అమరుల కుటుంబానికి అన్ని విధాలుగా అండ
- నిజామబాద్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి పరిహారం
- మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాల్సిందే
- ఈగిల్ టీమ్‌తో డ్రగ్స్ ముఠా అరికడుతున్నాం
- సైబర్ నేరాలపై పోలీసుల కృషి ప్రశంసనీయం
- పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భగా రేవంత్ నివాళి
- మహిళా ఐపీఎస్ అధికారుల సాహసం

“ పోలీసులు 'ఫ్రెండ్లీ పోలీసింగ్'ని చట్టాన్ని గౌరవించే పౌరుల కోసం అమలు చేయాలని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. ఒలంపియన్ నిఖత్ జరీన్, క్రికెటర్ మహమ్మద్ సిరాజ్‌లకు డీఎస్పీ ఉద్యోగాలు ఇచ్చి పోలీస్ శాఖ ప్రతిష్ఠను పెంచినట్లు తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రాణాలను అర్పించే పోలీసుల రుణం తీర్చలేనిదని, వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీఎం పిలుపునిచ్చారు.

**హైదరాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి) :**

పోలీసులు సమాజానికి నమ్మకం, భరోసా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి శాంతిభద్రతలను కాపాడే పోలీసుల త్యాగం వెలకట్టలేనిదని ఆయన కొనియాడారు. హైదరాబాద్ గోషామహల్‌లో 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం' సందర్భంగా జరిగిన పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, నూతన పోలీస్ అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. అమరవీరులకు నివాళులు అర్పించి, 'అమరులు వారు' పుస్తకాన్ని ఆవిష్కరించి, తొలి ప్రతిని డీజీపీ శివధర్ రెడ్డికి అందజేశారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ప్రతి ఏటా అక్టోబర్ 21న ఘనంగా నిర్వహిస్తున్నామని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వీరులను స్మరించుకోవడం మన కర్తవ్యమని సీఎం అన్నారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 191 మంది, తెలంగాణలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో వీరమరణం పొందారని గుర్తు చేశారు. గ్రేహౌండ్స్ కమాండోలు టి. సందీప్, వి. శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్, అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్‌లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి. సైదులు, నిజామాబాద్ సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్‌లు సంఘవిద్రోహ శక్తులతో పోరాడి ప్రాణాలు అర్పించారని తెలిపారు.

నిజామాబాద్‌లో ఇటీవల విధి నిర్వహణలో చనిపోయిన కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని సీఎం హామీ ఇచ్చారు. ప్రమోద్ కుటుంబానికి రూ.కోటి ఎక్స్ గ్రేషియా, 300 గజాల ఇంటి స్థలం, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, పోలీస్ వెల్ఫేర్ నుంచి రూ.24 లక్షల పరిహారం, పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించారు. 2008లో ఒడిశాలో మావోయిస్టు దాడిలో మరణించిన 33 మంది పోలీసు కుటుంబాలకు గాజులరామారంలో 200 గజాల స్థలం కేటాయించినట్లు తెలిపారు.

తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందిందని సీఎం ➤ మిగతా 2లో..

## ఇక చరిత్రగా మావోయిజం

### మార్చి 2026 నాటికి పూర్తి అంతం : రాజ్‌నాథ్ సింగ్

- పోలీసులు, భద్రతా బలగాల కృషి వల్లే సాధ్యమైన పరివర్తన
- రెడ్ కారిడార్లు గ్రోత్ కారిడార్లుగా మారాయి
- అమరవీరుల స్మృతి దినోత్సవం: ఢిల్లీలో పుష్పార్చనలు
- ప్రధాని మోదీ, హోం మంత్రి షా సెల్యూట్: త్యాగాలకు నివాళి
- నేరాలు సంక్లిష్టంగా మారాయి: కొత్త సవాళ్లు ఎదుర్కొనాలి



**ఢిల్లీ, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి) :**

ఈ ఏడాది అనేక మంది టాప్ నక్సల్ నాయకులు ఎన్‌కౌంటర్‌లో గుండెతీసినట్లు, ఒకప్పుడు రాజ్యానికి వ్యతిరేకంగా ఆయుధాలు చేతకొల్పిన మావోయిస్టులు నేడు లొంగిపోతూ అభివృద్ధి ప్రవాహంలో కలిసిపోతున్నారని ఆయన తెలిపారు. వామపక్ష ప్రభావిత జిల్లాల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఒకప్పుడు నక్సల్ హబ్‌గా ఉన్న ప్రాంతాలు ఇప్పుడు విద్య, అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాయి. రెడ్ కారిడార్‌గా పేరుగాంచిన ప్రాంతాలు గ్రోత్ కారిడార్‌లుగా మారి, రోడ్లు, ➤ మిగతా 2లో..

“ మావోయిజం త్వరలోనే చరిత్రలో మునిగిపోయి పూర్తిగా అంతమవుతుందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. పోలీసులు, భద్రతా బలగాల నిరంతర కృషి, సమన్వయ చర్యల వల్లే ఈ పరివర్తన సాధ్యమైందని నొక్కి చెప్పారు. పోలీసు అమరవీరుల స్మృతి దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. నేషనల్ పోలీస్ మెమోరియల్ వద్ద అమరవీరులకు పుష్పార్చన చేసి నివాళులర్పించారు.

## గెలిచిన వారు ఏ పార్టీలో ఉన్నారో ?

- దానం నాగేందర్ స్టార్ కాంపెయినర్ ఎలా!
- ఖైరతాబాద్ బస్తీ దవాఖానలను పరిశీలించిన కెటిఆర్
- ప్రభుత్వ వైద్యానికి సుస్తీ పట్టిందని విమర్శ



**హైదరాబాద్,అక్టోబర్ 21(ప్రభాత జాగృతి) :**

పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేక పోతున్నారని.. వాళ్ళకి సిగ్గనిపించడం లేదా అని ప్రశ్నించారు. స్పీకర్ దగ్గర తాము పార్టీ మారలేదని అబద్దాలు చెబుతున్నారని ➤ మిగతా 4లో..

## నిజామాబాద్‌లో రియాజ్ ఎన్‌కౌంటర్

### రియాజ్ ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ

### తెలంగాణ మానవ హక్కుల వేదిక డిమాండ్

- గత్యంతరం లేని పరిస్థితుల్లో కాల్పులు
- రియాజ్ మృతిపై సిపి సాయిచైతన్య
- ప్రమోద్ కుటంబానికి అండగా ఉంటాం
- బాధిత కుటుంబానికి డిజిపి పరామర్శ
- అంకితభావంతో పనిచేసే పోలీసును కోల్పోయాం
- రియాజ్ ఎన్‌కౌంటర్‌పై విచారణ
- ఆస్పత్రిలో గాయపడ్డ ఆసిఫ్‌కు పరామర్శ



**నిజామాబాద్, (ప్రభాత జాగృతి) :**

నిజామాబాద్‌లో రౌడీషీటర్ షేక్ రియాజ్ ఎన్‌కౌంటర్ ఘటనపై తెలంగాణ పోలీస్ శాఖ తీవ్ర విమర్శలను ఎదుర్కొంటోంది. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే రియాజ్‌పై కాల్పులు జరిపినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య స్పష్టం చేశారు. ఆసుపత్రిలో రియాజ్ గొడవ సృష్టించి, కానిస్టేబుల్ తుపాకీ లాక్కునే ప్రయత్నం చేయడంతో ఆర్‌ఐ కాల్పులు జరిపారని వెల్లడించారు. ఈ ఘటనలో రియాజ్ అక్కడికక్కడే మృతి చెందగా, ఈ ఎన్‌కౌంటర్‌పై తెలంగాణ మానవ హక్కుల వేదిక హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. ➤ మిగతా 2లో..

“ గత్యంతరం లేని పరిస్థితుల్లోనే రియాజ్‌పై పోలీసులు కాల్పులు జరపాల్సి వచ్చిందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్పష్టం చేశారు. పోలీసులపై దాడి క్రమంలో ఈ ఘటన జరిగిందన్నారు. రియాజ్ మృతి గురించి సీపీ సాయి చైతన్య వివరాలను వెల్లడించారు. ఉదయం ఆసుపత్రిలో నిందితుడు రియాజ్ గొడవ చేశాడు. ఆసుపత్రిలో అద్దం పగలకొట్టి అందరిపై తిరగబడ్డాడు. విధుల్లో ఉన్న ఆసుపత్రి సిబ్బంది, పోలీసులపై రియాజ్ తిరగబడ్డాడు. గోల చేస్తున్న రియాజ్‌ను బెడ్‌పై పడుకోబెట్టే ప్రయత్నం చేశారు. కానిస్టేబుల్ దగ్గరున్న తుపాకీ లాక్కుని ట్రిగ్గర్ నొక్కే ప్రయత్నం చేశాడు. తుపాకీ కింద పడేయాలని ఆర్‌ఐ హెచ్చరించినా రియాజ్ వినలేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే రియాజ్‌పై ఆర్‌ఐ కాల్పులు జరిపారు. ఆర్‌ఐ కాల్పులు జరపగానే రియాజ్ నేలపై పడిపోయాడు. ఘటనపై కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నాం అని సాయి చైతన్య తెలిపారు.

## వేడెక్కిన జూబ్లీహిల్స్

- బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నామినేషన్
- కిషన్ రెడ్డి, రామచంద్రరావుతో కలసి వచ్చిన దీపక్
- 300కి పైగా నామినేషన్లు: అభ్యర్థుల సంఖ్య 200 మార్క్‌లో
- ముగిసిన నామినేషన్ల పర్వం.. నేడు పరిశీలన
- బండి సంజయ్ తీవ్ర విమర్శలు: కాంగ్రెస్, బీఆర్ఎస్ పై ఆరోపణలు
- బీజేపీ గెలిపు హామీ: కేంద్ర నిధులతో అభివృద్ధి

ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులు, వివిధ సంఘాల నాయకులు కూడా భారీగా పత్రాలు దాఖలు చేశారు. మొత్తం 189కి పైగా నామినేషన్లు వచ్చాయి. అభ్యర్థుల సంఖ్య 300కి చేరింది. మూడు గంటల తర్వాత గేటు లోపల ఉన్నవారికి మాత్రమే అధికారులు అవకాశం కల్పించారు. ఆర్ఆర్ఆర్ బాధిత రైతులు, ఓస్మానియా విశ్వవిద్యాలయ నిరుద్యోగ యువకులు, వికాస సంఘాల నాయకులు స్వతంత్రంగా పోటీ చేస్తూ పత్రాలు వేశారు.



2

## మల్లోజుల, ఆశన్నకు వై కేటగిరీ భద్రత

మావోయిస్టు హెచ్చరికల నేపథ్యంలో కేంద్రం నిర్ణయం



2

## ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి

అయోధ్యలో రామాలయం తరవాత రెండో దీపావళి

ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మోదీ



2

## హెచ్1బీ వీసా ఫీజులో ఊరట

- విదేశీ విద్యార్థులకు మినహాయింపులతో యూఎస్ సీఐఎస్ కొత్త గైడ్‌లైన్స్
- స్టూడెంట్ వీసా నుంచి హెచ్1బీకి మార్పుకు లక్ష డాలర్ల ఫీజు నుంచి మినహాయింపు
- సెప్టెంబర్ 21 తర్వాత దరఖాస్తులకే ఫీజు పెంపు
- వీసా సవరణలు, ఎక్స్టెన్షన్లకు కూడా ఉపశమనం
- విదేశీ పర్యటనలు, రీ-ఎంట్రీపై ఆంక్షలు లేవు
- కంపెనీల స్పాన్సర్‌షిప్‌కు కొత్త నిబంధనలు




2


## రేపు కేబినెట్ సమావేశం

- స్థానిక ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై కీలక చర్చ
- ఎన్నికల నిర్వహణపై నిర్ణయం
- బీసీలకు 42% కోటా.. ప్రభుత్వ బాధ్యతలు
- సుప్రీంకోర్టు తీర్పు పరిశీలన
- హైకోర్టు స్టేపై న్యాయ నిపుణుల సలహాలు
- ఎన్నికల వాయిదా అవకాశం



ఇది ప్రజా సమస్యల... పరిష్కార సారథి
ప్రభాత జాగృతి
ప్రజా చైతన్య... రథ సారథి
బుధవారం
22 అక్టోబర్ 2025
GENERAL NEWS
www.prabhathajagruthi.com
Follow :

# ఇక చరిత్రగా మావోయిజం




పాఠశాలలు, ఆసుపత్రులు నిర్మిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ పరివర్తనకు పోలీసు, సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్, స్థానిక పరిపాలనలు విశేష కృషి చేశాయని ప్రశంసించారు. మార్చి 2026 నాటికి మావోయిజం పూర్తిగా అంతమవుతుందని ఆయన ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. ఎంతో కాలంగా మన అంతర్గత భద్రతకు సమస్యగా నిలిచిన నక్సలిజం, ఛత్తీస్‌గఢ్, జారండ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలలోని అనేక జిల్లాల్లో అభివృద్ధిని వెనక్కి నెట్టిందని ఆయన గుర్తు చేశారు. ఈ సమస్య ఇక కొనసాగకూడదని నిర్ణయించుకుని, ఆధునిక ఆయుధాలు, సర్వైలెన్స్ వ్యవస్థలు, డ్రోన్‌లు, ఫోరెన్సిక్ ల్యాబ్‌లు, డిజిటల్ పోలీసింగ్ వంటి సదుపాయాలను అందించామని చెప్పారు. రాష్ట్రాలకు పోలీసు ఆధునీకరణ కోసం తగిన వనరులను కేటాయించామని తెలిపారు. నేరాలు, అంతర్గత భద్రత ముప్పులను నివారించడంలో బలగాలు చరిత్ర లిఖించాయని, పౌరులకు భద్రత కల్పించడంలో ఆదర్శంగా నిలుస్తున్నాయని హోం మంత్రి అమిత్ షా ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. దేశానికి సేవ చేస్తూ ప్రాణత్యాగం చేసిన ప్రతి అమరవీరుడికి తన నివాళి అని ఆయన స్పష్టం చేశారు. నేడు నేరాలు మరింత వ్యవస్థీకృతంగా, కంటికి కనిపించనివిగా, సంక్లిష్టమైనవిగా మారాయని రాజ్‌నాథ్ సింగ్ వివరించారు. ఈ నేరాల లక్ష్యం మొక్కటేనని, సమాజంలో అరాచకం రేపి, వ్యవస్థపై నమ్మకాన్ని సడలించడమేనని చెప్పారు. సరిహద్దుల్లో అస్థిరతలు, ఉగ్రవాదం, భావజాల యుద్ధాలు, కొత్త తరహా నేరాలు సవాళ్లుగా ఉన్నాయని హెచ్చరించారు. పోలీసు అమరవీరుల స్మృతి దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుగుతుంది. 1959లో లడాఖ్ హాట్ స్ప్రింగ్ ప్రాంతంలో చైనా సైన్యం ఎంబుష్‌లో 10 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు బలయ్యారు. ఆ రోజు గుర్తుంచేందుకే ఈ దినోత్సవం పాటించబడుతుంది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా పోలీసు బలగాలు అమరవీరులకు నివాళులర్పిస్తాయి.

పోలీసు అమరవీరుల స్మృతి దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా పోలీసు బలగాలకు సెల్యూట్ వేశారు. విధుల్లో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు, సంకల్పమే దేశాన్ని, ప్రజలను సురక్షితంగా ఉంచుతున్నాయని ప్రధాని ట్వీట్ చేశారు.

## తెలంగాణ రైజింగ్‌కు సలహాలు

### ఈనెల 25 తో ముగియనున్న సర్వే

**హైదరాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి) :** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన 'తెలంగాణ రైజింగ్– 2047 ' సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల నుండి దాదాపు మూడు లక్షలకు పైగా పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ – 2047 ' సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున వెబ్‌సైట్ లో సందర్శించి ప్రతీ ఒక్కరు తమ సలహాలు సూచనలను అందించాల్సింగా ఒక అధికార ప్రకటనలో తెలియ చేశారు.



## ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి

### ఆయోధ్యలో రామాలయం తరవాత రెండో దీపావళి

### ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మోడీ

**న్యూఢిల్లీ,అక్టోబర్21(ప్రభాత జాగృతి) :**

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఓ లేఖ రాశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. ఆపరేషన్ సిందూర్ కు శ్రీరాముడే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు.. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుందన్నారు. 'అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి. ధర్మాన్ని కాపాడాలని శ్రీరాముడు మనకు బోధించాడు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తాడు. కొన్ని నెలల క్రితం మనం చేపట్టిన ఆపరేషన్ సిందూరే దీనికి ఉదాహరణ. మనం భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం. ఈ దీపావళికి మరో ముఖ్యమైన ప్రత్యేకత ఉంది. మావోయిస్టుల నుంచి విముక్తి పొందిన అనేక జిల్లాలతో పాటు మారుమూల ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు నిండాయి. మన దేశ రాజ్యాంగంపై విశ్వాసంతో అనేకమంది హింసా మార్గాన్ని విడిచిపెట్టి.. జన జీవన స్రవంతిలోకి వచ్చిన అనేకమందిని మనం ఇటీవల చూశాం అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఇది ఒక గొప్ప విజయం అని పేర్కొన్నారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గించిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఈ జీఎస్టీ రేట్ల తగ్గింపు కారణంగా ప్రజలకు పెద్ద మొత్తంలో లబ్ది చేకూరుతుందన్నారు. ఇక, పౌరులు స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని మోదీ పిలుపునిచ్చారు. అన్ని భాషలను గౌరవించాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. మనం తీసుకునే ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించి.. యోగాను ఆచరిద్దామన్నారు. ఈ ప్రయత్నాలన్నీ.. మనల్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తాయన్నారు. శక్తి, ఉత్సాహం నిండిన ఈ పండగ వేళ.. దేశ పౌరులందరికి ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం దేశ పౌరులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. దసరా నవరాత్రులు ప్రారంభ వేళ.. జీఎస్టీ ధరలను భారీగా తగ్గించామన్నారు. ఇదంతా భవిష్యత్తు తరం కోసం సంస్కరణలలో భాగంగా వీటిని చేపట్టామన్నారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలోని పౌరులకు రూ. వేల కోట్లు ఆదా చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. అంతే కాకుండా ఈ నిర్ణయం జీవితాన్ని సులభతరం చేయడంతోపాటు ఆర్థిక వృద్ధిని పెంచుతుందన్నారు. ఇక భారత్, ఉత్తమ భారత్ స్ఫూర్తిని నిలబెట్టడం కోసం స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. అన్ని భాషల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన సైతం కల్పించుకోవాలని కోరారు.

## పోలీస్ అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది



చెప్పారు. డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించేందుకు 'ఈగిల్' టీమ్ సమర్థవంతంగా పనిచేస్తోందని, డ్రగ్స్ దందాలో ఎంతటి వారైనా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు 'సైబర్ సెక్యూరిటీ బ్యూరో' ఏర్పాటు చేసి, అంతర్‌రాష్ట్ర ఆపరేషన్లతో దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోందని తెలిపారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ పోలీస్ శాఖలో మహిళా ఐపీఎస్ అధికారులు కీలక విభాగాలను సమర్థవంతంగా నడిపిస్తున్నారని, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో ఏడుగురు మహిళా డీసీపీలు విధులు నిర్వర్తిస్తున్నారని సీఎం గర్వంగా చెప్పారు. తీవ్రవాదం, సంఘవిద్రోహ కార్యకలాపాలు, సైబర్ నేరాలు, డ్రగ్స్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి సవాళ్లను టెక్నాలజీతో ఎదుర్కొంటూ పోలీసులు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగం, ఇంటి స్థలం, ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యాలతో పాటు అత్యధిక నష్టపరిహారం అందిస్తున్నామని తెలిపారు. కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐలకు రూ.కోటి, ఎస్ఐ, సీఐలకు రూ.1.25 కోట్లు, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు రూ.1. 5 కోట్లు, ఎస్పీ, ఇతర ఐపీఎస్ అధికారులకు రూ.2 కోట్ల ఎక్స్ గ్రేషియా ప్రకటించినట్లు వెల్లడించారు.

## మల్లోజుల, ఆశన్నకు వై కేటగిరీ భద్రత

### మావోయిస్టు హెచ్చరికల నేపథ్యంలో కేంద్రం నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి) :**



మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు మల్లోజుల వేణుగోపాల్, ఆశన్నకు 'వై' కేటగిరీ భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. తమ టీమ్ సభ్యులతో కలిసి ఆయుధాలు అప్పగించి పోలీసులకు లొంగిపోయిన ఈ ఇద్దరి భద్రత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ఇంటెలిజెన్స్ వర్గాలకు సమాచారం అందింది. మావోయిస్టు పార్టీ హెచ్చరికల నేపథ్యంలో ఈ చర్య తీసుకుంటున్న కేంద్రం, మరిన్ని లొంగుబాటులు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ భద్రతను కొన్ని నెలలపాటు అందించాలని భావిస్తోంది.

ఈ నెల 14న మహారాష్ట్ర గడ్చిరోలిలో మల్లోజుల వేణుగోపాల్ (అలియాస్ సోను) 61 మంది క్యాడర్లతో కలిసి 50 ఆయుధాలు అప్పగించి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ముందు లొంగుబాటు చేశారు. అనంతరం 17న చత్తీస్‌గఢ్ జగదల్‌పూర్‌లో ఆశన్న (అలియాస్ రూపేష్) 140 మంది క్యాడర్లతో కలిసి చత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయ్ ముందు సరెండర్ చేశారు. మల్లోజుల వేణుగోపాల్ పెద్దపల్లి జిల్లా కేంద్రం, ఆశన్న ములుగు జిల్లా నర్సింగాపూర్‌కు చెందినవారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి సంబాల్ కేశవరావు మృతి తర్వాత పార్టీలో విభేదాలు తీవ్రమై, ఆయుధాలు వదిలి ప్రభుత్వంతో చర్చలకు వెళ్లాలని మల్లోజుల, ఆశన్న గ్రూపులు నిర్ణయించుకున్నాయి.

ఈ లొంగుబాటులు మావోయిస్టు పార్టీకి తీవ్ర దెబ్బకు దారితీశాయి. పార్టీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట విడుదల చేసిన లేఖలో మల్లోజుల, ఆశన్నలను 'విప్లవ ద్రోహులు'గా పేర్కొంటూ, వారిని పార్టీ నుంచి నిర్వీర్యం చేస్తున్నట్లు ప్రకటించారు. పోలీసులకు ఆయుధాలు అప్పగించడం ద్వారా పార్టీకి నమ్మకం ద్రోహం చేశారని, వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. మల్లోజుల సోను 2011లో తన సోదరుడు మల్లోజుల కొటేశ్వరరావు (కిషెంజీ) మరణం తర్వాత పార్టీలో వ్యతిరేకతలు చూపడం మొదలుపెట్టారని, భయంతో ఆయుధాలు వదిలారని పార్టీ ఆరోపించింది. ఆశన్న ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుపై దాడి వెనుక ఉన్నారని కూడా పేర్కొన్నారు. పార్టీ క్యాడర్‌లు భద్రత కోసం మాత్రమే లొంగుబాటు చేయాలని, ఆయుధాలు అప్పగించకూడదని సూచించింది.

కేంద్ర ప్రభుత్వం ఈ ఇద్దరికీ వై కేటగిరీ భద్రత కల్పించాలని నిర్ణయించడం వెనుక మావోయిస్టుల నుంచి ముప్పు ఉందనే కారణం ప్రధానం. ప్రస్తుతం మల్లోజుల మహారాష్ట్రలో, ఆశన్న చత్తీస్‌గఢ్‌లో పోలీసు సంరక్షణలో ఉన్నారు. మావోయిస్టుల ముప్పు పొంచి ఉన్నందున వారు తమ స్వగ్రామాలకు చేరుకోలేదు. ఈ భద్రత కల్పిస్తే, వారికి ఏమీ జరగకుండా జనజీవన స్రవంతిలో కలవడానికి అవకాశం ఉంటుందని, మిగిలిన మావోయిస్టులు కూడా లొంగుబాటుకు ముందుకు వస్తారని కేంద్రం ఆశిస్తోంది. 2026 నాటికి మావోయిస్టు సమస్యను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంలో ఈ సరెండర్‌లు పెద్ద దెబ్బగా పరిగణించబడుతున్నాయి. తెలంగాణ పోలీసు శాఖ కూడా మల్లోజుల, ఆశన్నల సరెండర్‌ను స్వాగతించి, మరిన్ని లొంగుబాటులకు ప్రోత్సాహం ఇస్తోంది.

## వేడెక్కిన జూబ్లీహిల్స్

**హైదరాబాద్,అక్టోబర్ 21(ప్రభాత జాగృతి) :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం భాజపా అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత వెంకటగిరిలోని విజయదుర్గ పోచమ్మ ఆలయంలో దీపక్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా షేక్‌పేట తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేశారు. 2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ భాజపా అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నామినేషన్లకు చివరి రోజు కావడంతో అతను నామినేషన్ వేశారు.. మంగళవారం సాయంత్రంతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నామినేషన్ల గడువు ముగిసింది. ఉప ఎన్నికల్లో పోటీకి చివరిరోజులు పెద్ద ఎత్తున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 300కిపైగా నామినేషన్లు దాఖలవగా.. అభ్యర్థుల సంఖ్య 100 మార్క్‌ని దాటింది. మూడు గంటల తర్వాత గేటు లోపల ఉన్న వారికి మాత్రమే అధికారులు నామినేషన్లు వేసేందుకు అవకాశం కల్పించారు. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు భారీగా నామినేషన్స్ వేశారు. ఆర్‌ఆర్‌ఆర్ బాధిత రైతులు, ఓయూ నిరుద్యోగ వికాస నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల చివరిరోజున బీజేపీ తరఫున లంకల దీపక్‌రెడ్డి సైతం ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఇప్పటికే బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత, కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్ నామినేషన్లు వేశారు. రేపటి నుంచి నామినేషన్లను రిటర్నింగ్ అధికారి సాయిరాం పరిశీలించనున్నారు. ఇక 24న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరుగనుండగా.. 14న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను ప్రకటించనున్నారు.

### దీపక్ రెడ్డికి మద్దతుగా కేంద్రమంత్రుల ప్రచారం

జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కింది. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ర్యాలీ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను విమర్శించారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. ఏయ్ బిడ్డా? జూబ్లిహిల్స్ కిషన్ రెడ్డి అడ్డా అంటూ ప్రారంభించిన ఆయన.. కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే అని ఆయన విమర్శించారు. ఈ రెండు పార్టీలు కలిసి ప్రజలను దోచుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.. ఈ రెండు పార్టీలతో చేసుకున్న బేరసారాలే నిదర్శనం అని ఆయన అన్నారు. బీజేపీ గెలిస్తేనే కేంద్ర నిధులతో జూబ్లిహిల్స్ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. కిషన్ రెడ్డి మరిన్ని నిధులు తెచ్చి హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తారు. కానీ కాంగ్రెస్ గెలిస్తే బంజారాహిల్స్ పెద్దమ్మతల్లి స్థలాన్ని మజ్లిస్‌కు ధారాదత్తం చేసేలా ఒప్పందాలు కుదుర్చుకుంటారని సంజయ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌పై కోపంతో బీఆర్ఎస్‌కు ఓటేయడం అంటే రెండు పార్టీలకీ బలమిచ్చినట్లేనని అన్నారు. బీజేపీని గెలిపించండి? ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పండని బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ చీఫ్ రామచందర్ రావు, గౌతమ్ రావు, పాయల్ శంకర్ తదితర నేతలు హాజరయ్యారు.

## రేపు కేబినెట్ సమావేశం

**హైదరాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి) :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు, ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై నెలకొన్న సందిగ్ధతను తొలగించేందుకు రేపు రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగే ఈ కేబినెట్ భేటీలో ఎన్నికల కార్యాచరణ, బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులు, తదితర అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగి స్పష్టమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ప్రభుత్వం బీసీలకు 42 శాతం కోటా అమలుకు కట్టుబడి ఉన్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు గతంలో జారీ చేసిన జీవోలపై తెలంగాణ హైకోర్టు స్టే ఆదేశాలు జారీ చేసింది. దీనికి వ్యతిరేకంగా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, అక్కడ హైకోర్టులోనే తేల్చుకోమని సూచించారు. ఈ నేపథ్యంలో ఎన్నికలు పాత రిజర్వేషన్ నియమాలతో జరపాలా, లేక వాయిదా వేయాలా అనే అంశంపై కేబినెట్‌లో చర్చ జరిగే అవకాశం ఉంది. సుప్రీంకోర్టు తీర్పు కాపీ అందిన వెంటనే ఈ అంశాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ నెల 26న జారీ చేసిన జీవో–9 ద్వారా బీసీలకు 25 శాతం నుంచి 42 శాతం రిజర్వేషన్లు పెంచిన ప్రభుత్వానికి హైకోర్టు స్టే వచ్చినప్పటికీ, ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 ఎన్నికల సమయంలో మొత్తం రిజర్వేషన్లపై 50 శాతం విధించినట్లు డిప్యూటీ సీఎం ఆరోపించారు. ఈ చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసినప్పటికీ, కేంద్రం బీసీ బిల్లుకు అనుమతి ఇవ్వకపోవడం వల్ల సమస్యలు తలెత్తాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహా అన్ని పార్టీలు బీజేపీ నేతృత్వంలో ఢిల్లీకి వెళ్లి బిల్లు ఆమోదానికి ఒత్తిడి తీసుకుంటామని చెప్పినా, కేంద్రం సమావేశానికి అనుమతి ఇవ్వకపోవడం విమర్శలకు గురి అయింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల ప్రకటించిన ఎన్నికల కార్యక్రమం ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో రెండు దశల్లో జెడ్‌పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు అక్టోబర్ 23, 27న జరగనున్నాయి. గ్రామ పంచాయతీల ఎన్నికలు అక్టోబర్ 30, నవంబర్ 4, 8 తేదీల్లో మూడు దశల్లో జరుగుతాయి. ఈ కార్యక్రమంలో మొదటి దశ పోలింగ్ రేపే జరగనుండటంతో, కేబినెట్ నిర్ణయం ఎన్నికలపై ప్రభావం చూపుతుంది. 1.67 కోట్ల మంది పాల్గొనే ఈ ఎన్నికల్లో రిజర్వేషన్ అంశం కీలకం. ఈ అంశంపై బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆహ్వానంతో శనివారం రాష్ట్రవ్యాప్త బంద్ జరిగింది. కాంగ్రెస్ నేతలు, మంత్రులు, ఎంపీలు, ఎమ్ఎల్ఏలు, పార్టీ కార్యకర్తలు ఈ బంద్‌లో పాల్గొని ప్రభుత్వ నిర్ణయాలకు మద్దతు తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ బంద్ శాంతియుతంగా జరిగిందని చెప్పారు. డీజీపీ బి. శివధర్ రెడ్డి బంద్‌ను శాంతియుతంగా గమనించాలని సూచించారు. కేబినెట్ సమావేశంలో న్యాయ నిపుణుల సలహాలు సమర్పించి, బీసీ రిజర్వేషన్లపై పూర్తి స్పష్టత తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

## నిజామాబాద్‌లో రియాజ్ ఎన్‌కౌంటర్

రియాజ్ ఈ నెల 17న బైక్ దొంగతనం, చైన్ స్నాచింగ్ వంటి నేరాలకు పాల్పడుతూ అదుపులోకి తీసుకునే క్రమంలో కానిస్టేబుల్ ప్రమోద్‌పై కత్తితో దాడి చేసి పారిపోయాడు. ఈ దాడిలో ప్రమోద్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. రియాజ్‌ను పట్టుకునేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించగా, అతడు ఆసుపత్రిలో చికిత్స పొందు తుండగా మరోసారి పోలీసులపై దాడికి యత్నించాడు. ఈ క్రమంలో ఆత్మరక్షణార్థం పోలీసులు కాల్పులు జరిపినట్లు సాయిచైతన్య తెలిపారు. రియాజ్ తిరుగుబాటు స్వభావానికి ప్రమోద్ హత్యే నిదర్శనమని, అతడు సామాన్య నేరస్థుడు కాదని పోలీస్ కమిషనర్ వ్యాఖ్యానించారు.

తెలంగాణ మానవ హక్కుల వేదిక ఈ ఎన్‌కౌంటర్‌ను బూటకపుదని ఆరోపిస్తూ, హైకోర్టు, తెలంగాణ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకుని న్యాయ విచారణ జరపాలని కోరింది. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులను సస్పెండ్ చేసి, వారిపై హత్యా నేరం మోపాలని వేదిక అధ్యక్షుడు ఆత్రం భుజంగరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. తిరుపతయ్య డిమాండ్ చేశారు. ఈ హత్య ముందస్తు పథకం ప్రకారం జరిగిందని, పోలీస్ శాఖలో పెరుగుతున్న హింసాప్రవృత్తికి ఇది నిదర్శనమని వారు ఆరోపించారు. నిందితుడిని చట్టపరంగా కోర్టు ద్వారా శిక్షించే అవకాశం ఉన్నప్పటికీ, పోలీసులు రియాజ్‌ను హత్య చేయాలని ముందే నిర్ణయించినట్లు కనిపిస్తోందని వారు అనుమానం వ్యక్తం చేశారు. ప్రమోద్ కుటుంబానికి అండగా ఉంటామని డీజీపీ శివధర్‌రెడ్డి ప్రకటించారు. ప్రమోద్ ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆయన, అంకితభావంతో పనిచేసే మంచి కానిస్టేబుల్‌ను కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన పరిహారంగా రూ.కోటి, 300 గజాల ఇంటి స్థలం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని డీజీపీ గుర్తు చేశారు. రియాజ్‌ను అదుపులోకి తీసుకునే క్రమంలో గాయపడిన యువకుడు ఆసిఫ్ ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు డీజీపీ తెలిపారు. హైదరాబాద్‌లోని మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆసిఫ్‌ను డీజీపీ, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ పరామర్శించారు.

ఆసిఫ్ ధైర్యంగా రియాజ్‌ను ఎదుర్కొని, తీవ్రంగా గాయపడ్డాడు. అతని చేతి నరాలపై సర్జరీ విజయవంతంగా పూర్తైందని, కొద్ది వారాల్లో కోలుకుంటాడని వైద్యులు తెలిపారు. ఆసిఫ్ సాహసాన్ని ప్రశంసిస్తూ, గ్యాలంట్రీ మెడల్ కోసం సిఫార్సు చేస్తామని డీజీపీ ప్రకటించారు. ఆసిఫ్ వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. ఈ ఘటనపై విచారణ కొనసాగుతోందని, దర్యాప్తు పూర్తయ్యే వరకు వివరాలు వెల్లడించడం సరికాదని డీజీపీ అన్నారు.

## గెలిచిన వారు ఏ పార్టీలో ఉన్నారో ?



ధ్వజమెత్తారు. దానం నాగేందర్ పేరు కాంగ్రెస్ పార్టీ క్యాంపెయినర్ల లిస్టులో ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. దానం నాగేందర్ ఏ పార్టీలో గెలిచారు, ఏ పార్టీకి ప్రచారం చేస్తున్నాడని నిలదీశారు. ఏఐసీసీ అంటే.. ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీలో గెలిచిన వాళ్లను తీసుకుని, వాళ్ల పార్టీ క్యాంపెయినర్ల జాబితాలో పెట్టారని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ హైదరాబాద్‌ను గాలికొదిలేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బస్తీ దవాఖానలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. హైదరాబాద్‌ను రేవంత్ గాలికి వదిలేశారని చెప్పారు. ప్రజల ఆరోగ్యం మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులతో కలిసి ఖైరతాబాద్ లోని ఇబ్రహీంనగర్ బస్తీ దవాఖాన, అంగన్‌వాడీ కేంద్రాని సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానలో సదుపాయాలను పరిశీలించారు. మందులు, పరికరాల పని తీరు, దవాఖానలో అందుతున్న వైద్య సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ నలువైపులా నాలుగు టిమ్స్ దవాఖానలను ప్రారంభించిందని చెప్పారు. 90 శాతం పనులు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 10 శాతం పనులు చేయడానికి ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని మండిపడ్డారు. బస్తీ దవాఖానలను రేవంత్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా తమకు 4 నెలలుగా జీతాలు రావడం లేదని, జీతాల విషయంలో ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని మహిళా డాక్టర్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో సమస్యలపై ఆరా తీశారు. చిన్నారులకు చా÷–లకెట్లు పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నాడు కేసీఆర్ హయాంలో ప్రజలకు, ముఖ్యంగా పేదలు అందరికీ అందుబాటులో ఉండేలా 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారని తెలిపారు. వాటితో పాటు తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్‌లను ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా పరీక్షలు కూడా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బస్తీ దవాఖానాలను నిర్లక్ష్యం చేసి, ప్రజారోగ్యాన్ని పూర్తిగా పక్కన పెట్టేశారని విమర్శించారు. నాలుగు ఐదు నెలలుగా బస్తీ దవాఖానాలో పనిచేసే సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని చెప్పారు. బస్తీ దవాఖానల్లో మందు గోలీలు కూడా అందుబాటులో లేవన్నారు. ప్రజారోగ్యం అంటే రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం శ్రద్ధ ఉన్నదో దీనితో అర్థమవుతుందన్నారు.

## పోలీస్ క్రికెట్ టీమ్‌కు పైటిల్

**హైదరాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి) :** ఛామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలైట్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ట్రోఫీ ని పోలీస్ క్రికెట్ టీం గెలుపొందింది. అక్టోబర్ 9,10 తేదీల్లో ఉప్పల్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం లో జరిగిన ఈ టోర్నమెంట్ ఫైనల్‌లో టాలి వుడ్ టీం పై పోలీస్ క్రికెట్ టీం విజేతగా నిలిచింది. విన్నర్ టీమ్ కు లభించిన ఐదు లక్షలు, రన్నర్ టీమ్ కు లభించిన 3 లక్షల రూపాయల నగదు బహుమతిని పోలీసు అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకొని పోలీసు సంక్షేమ నిధికి అందచేస్తూ ఈ చెక్కును రాష్ట్ర ప్రభుత్వ హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శ సీవీ ఆనంద్ కు నేడు సచివాలయ ంలో నిర్వాహకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ క్రికెట్ టీమ్ సభ్యులతో పాటు, బీసీసీఐ, ప్రణవ గ్రూప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హెచ్1బీ వీసా ఫీజులో ఊరట

**న్యూయార్క్, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి) ::**

అమెరికాలో హెచ్1బీ వీసా రుసుమును లక్ష డాలర్లకు పెంచిన యూఎస్ ప్రభుత్వం, తాజాగా కొన్ని మినహాయింపులను ప్రకటించి భారతీయ, ఇతర దేశాల విద్యార్థులకు భారీ ఊరట కల్పించింది. ఎఫ్1 (స్టూడెంట్) వీసా నుంచి హెచ్1బీ వీసాకు మారే వారికి లక్ష డాలర్ల ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్ సీఐఎస్) తెలిపింది. ఈ మేరకు కొత్త గైడ్‌లైన్స్‌ను విడుదల చేసింది. హెచ్1బీ వీసా హోల్డర్లకు సవరణలు, ఎక్స్టెన్షన్లకు కూడా ఈ మినహాయింపు వర్తిస్తుందని స్పష్టం చేసింది. అయితే, సెప్టెంబర్ 21, 2025 ఉదయం 12.01 గంటలకు ముందు దాఖలైన హెచ్1బీ అప్లికేషన్లకు ఈ ఫీజు పెంపు వర్తించదని పేర్కొన్నది. హెచ్1బీ వీసాదారులు విదేశీ పర్యటనలు చేసినా, అమెరికాలోకి తిరిగి ప్రవేశించడంపై ఎలాంటి ఆంక్షలు ఉండవని తెలిపింది. విదేశాల నుంచి దరఖాస్తు చేసుకునే వారికి మాత్రమే లక్ష డాలర్ల ఫీజు వర్తిస్తుందని యూఎస్ సీఐఎస్ స్పష్టం చేసింది. ఒక వ్యక్తి స్టేటస్ మార్పు, సవరణ లేదా ఎక్స్టెన్షన్‌కు అనర్హుడని యూఎస్ సీఐఎస్ నిర్ధారిస్తే, లక్ష డాలర్ల ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. అమెరికాలో ఉన్నత విద్యను పూర్తి చేసిన అంతర్జాతీయ విద్యార్థులు హెచ్1బీ వీసా కోసం దరఖాస్తు చేసుకుంటే, స్పాన్సర్ చేసే కంపెనీలు ఈ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే, విదేశాల నుంచి హెచ్1బీ వీసా కోసం దరఖాస్తు చేసే వారికి కంపెనీలు స్పాన్సర్‌షిప్ చేస్తే ఈ మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. అంటే, అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారు ముందుగా అక్కడ కొన్ని సంవత్సరాలు చదువుకోవాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 21 తర్వాత దాఖలైన హెచ్1బీ వీసా దరఖాస్తులకు మాత్రమే పెరిగిన ఫీజు వర్తిస్తుందని యూఎస్ సీఐఎస్ తెలిపింది. ఫీజు చెల్లింపుల కోసం ఆన్‌లైన్ సేవలను ప్రారంభించినట్లు పేర్కొన్నది. విదేశాల్లోని ఉద్యోగుల కోసం హెచ్1బీ వీసా కోసం దరఖాస్తు చేసే సంస్థలు కూడా ఈ మినహాయింపులను అభ్యర్థించే అవకాశం ఉందని, అయితే ఆ ఉద్యోగి అర్హతలను సంస్థలు వివరించాల్సి ఉంటుందని గైడ్‌లైన్స్‌లో పేర్కొన్నది. ఈ మినహాయింపు అభ్యర్థనలను దరఖాస్తు సమయంలోనే చేయాలని, అయితే ఇవి చాలా అరుదైన కేసుల్లో మాత్రమే ఆమోదం పొందే అవకాశం ఉందని యూఎస్ సీఐఎస్ స్పష్టం చేసింది.





# పోలీసుల త్యాగం మరువలేనిది

### అమరులైన పోలీసులకు కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ గౌస్ ఆలం ఘన నివాళులు

### ఘనంగా పోలీస్ అమర వీరుల వారోత్సవాలు






**కరీంనగర్, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి):** పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద మంగళవారంనాడు 'ఫ్లాగ్ డే' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ హాజరయ్యారు. కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ మాట్లాడుతూ, పోలీసుల త్యాగం మరువలేనిదని కొనియాడారు. దేశమంతా ప్రజలు పండుగలు కుటుంబ సభ్యులతో జరుపుకుంటున్న సమయంలో కూడా పోలీసులు విధుల్లో నిమగ్నమై ప్రజలను రక్షిస్తారని తెలిపారు. అటువంటి చిన్న చిన్న త్యాగాల నుండి మొదలుకొని అవసరమైతే విధి నిర్వహణలో ప్రాణాలను సైతం త్యాగం చేస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులందరికీ నమస్సుమాంజలి తెలియజేశారు. పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నక్సల్స్ ప్రభావిత ప్రాంతంగా ఉండేదని, ఎంతో మంది ప్రాణ త్యాగం ఫలితంగానే ఈ రోజు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా విధి నిర్వహణలో 47 మంది పోలీసు అధికారులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా దేశ రక్షణకోసం, సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసులను స్మరించుకుని నివాళులు అర్పించామని తెలిపారు. దేశవ్యాప్తంగా 191 మందికి పైగా అన్ని విభాగాల పోలీసులు అమరులయ్యారని, వారి త్యాగాలు ఎప్పటికీ వృధా కావని కమీషనర్ పేర్కొన్నారు. అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు ప్రశాంతంగా ఉండేలా, శాంతి భద్రతలు కాపాడే విధంగా విధులు నిర్వహిస్తామని తెలిపారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారిని స్మరించుకుంటూ ఈ నెల 31 వరకు 10 రోజుల పాటు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం అమరవీరుల విగ్రహానికి కరీంనగర్ సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. దేశవ్యాప్తంగా అమరులైన పోలీసులను స్మరించుకున్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ తో పాటు ఇతర పోలీసు అధికారులు మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి హాజరైనవారంతా పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. అమరుల కుటుంబ సభ్యులతో మాట్లాడిన పోలీస్ కమీషనర్, వారి సేవలను కొనియాడి, వారికి గల సమస్యలను తెలుసుకున్నారు. అట్టి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు వెంకటరమణ, భీం రావు లతో పాటు కమీషనరేటులోని పోలీసు అధికారులు,

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**కరీంనగర్, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం మానకొండూరు మండలంలోని వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ల్యాబ్, మెడిసిన్ స్టోర్స్, వ్యాక్సిన్లు నిల్వ చేసే గది, లేబర్ రూమ్, వార్డులు పరిశీలించారు. ఆసుపత్రిలోని పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య సేవల గురించి పీహెచ్ సీ వైద్యాధికారి సాయి ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షల వివరాలు అడిగారు. నూరు శాతం మందికి వైద్య పరీక్షలు పూర్తిచేయాలని అన్నారు. స్క్రీనింగ్ పూర్తయి ఆరు నెలలు గడిచిన మహిళలకు మరో దఫా వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు చేయించుకునేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి ప్రతినెలా ఉచిత మందులు అందజేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు ఉంటాయని విషయాన్ని వారికి తెలియజేయాలని అన్నారు. ఆవరణలో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు లేకుండా ఆస్పత్రి పరిసరాలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. వారి వెంట డీఎంహెచ్ఓ వెంకటరమణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, వైద్యులు సాయి ప్రసాద్, వెంకటేష్,తహసీల్దార్ విజయ్ తదితరులు ఉన్నారు.

## శ్రీ మహాశక్తి దేవాలయానికి పోటెత్తిన భక్తులు



- కన్నుల పండగగా సాగిన లక్ష్మీ కుబేర హెూమం, దీపావళి పూజ కార్యక్రమాలు
- నవరాత్రుల్లో అమ్మవారికి అలంకరించిన నోట్లు భక్తులకు పంపిణీ
- అమ్మవార్ల దర్శనం కోసం అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తుల రాకతో జనసంద్రంగా మారిన శ్రీ మహాశక్తి దేవాలయం

**కరీంనగర్, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి):** దీపావళి పర్వదినం సందర్భంగా కరీంనగర్లోని మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయానికి భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వాముల వారి ఆశీస్సులతో దీపావళి పండగ పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధన త్రయోదశి సందర్భంగా అమ్మవార్లకు నాణాలతో పూజ, పుష్పాభిషేకం, అమ్మవార్లకు మహాభిషేకం, మంగళద్రవ్యాభిషేకం నిర్వహించారు. నరక చతుర్దశి , దీపావళి సందర్భంగా అమ్మవార్లకు మహాహారతి, లక్ష్మి కుబేర హెూమం, పూర్ణాహుతి చేపట్టారు. ఆయా వేడుకలను తిలకించడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో ఆలయంలో సందడి వాతావరణం ఏర్పడింది. ముఖ్యంగా శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవార్లకు అలంకరించిన కరెన్సీ నోట్లు, గాజులు, కుంకుమ మరియు అమ్మవారి ఫోటో దీపావళి – లక్ష్మి కుబేర హెూమం సందర్భంగా పూర్తిస్థాయిలో ఆలయ నిర్వాహకులు పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులందరికీ అందజేశారు. దీపావళి రోజున శ్రీ మహాలక్ష్మి దేవిని పూజించడం వల్ల సంపద, శ్రేయస్సు, ఐశ్వర్యం తమకు లభిస్తుందనే అత్యంత విశ్వాసం భక్తులకు ఉండడంతో అమ్మవారికి అలంకరించిన కరెన్సీ నోట్లు మహా ప్రసాదంగా భావించి, సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే దీపావళి పర్వదినం మహెూత్సవ వేడుకల కోసం దేవాలయంలో చేపట్టిన పూల, విద్యుత్ దీపాల అలంకరణ భక్తులను ఆకట్టుకున్నాయి.



## అమర పోలీసుల త్యాగం మరువలేనిది



- వారి త్యాగాలే విధి నిర్వహణలో మనకు స్ఫూర్తి
- శాంతిభద్రతల పరిపరిరక్షణలో పోలీసుల పాత్ర మరువలేనిది
- బెజ్జంకి ఎస్ఐ బోయిని సౌజన్య
- పోలీస్ అమర వీరులకు కొవ్వొత్తులతో ర్యాలీ తీసి నివాళి

**బెజ్జంకి, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి):** పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని, వారి త్యాగాలను విధి నిర్వహణలో స్ఫూరిగా తీసుకోవాలని బెజ్జంకి ఎస్ఐ బోయిని సౌజన్య అభివర్ణించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగవారం స్థానిక ప్రజలతో కలిసి కొవ్వొత్తులతో ర్యాలీ తీశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సౌజన్య మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకుంటూ, వారి త్యాగానికి గుర్తుగా ఏటా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించుకుంటామని తెలిపారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలే మనకు స్ఫూర్తి అని ప్రకటించారు. రాత్రింబవళ్లు తేడా లేకుండా సమాజంలో శాంతి భద్రతలను కాపాడుతూ అవసరమైతే ప్రాణత్యాగం చేసేందుకు కూడా పోలీసులు వెనుకాడరని కొనియాడారు. పోలీసులు లేకుంటే సమాజంలో పౌరులెవరూ ప్రశాంతంగా బతకలేరని, పోలీసులు ఉన్నారన్న ధైర్యంతోనే ప్రతి ఒక్కరూ గుండెమీద చెయ్యేసుకొని బతుకుతున్నారని గుర్తుచేశారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు కుటుంబాలకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ శంకర్ రావు, పోలీస్ సిబ్బంది, నాయకులు లింగాల లక్ష్మణ్, నారెడ్డి సుదర్శన్ రెడ్డి, చెపురుశెట్టి మోహన్ రెడ్డి,,విలాసాగరం సత్యం,మహేందర్ రెడ్డి,మల్లారెడ్డి, గుబిరే మల్లెషం, ఎలా శేఖర్ బాబు, బిగుళ్ల మోహన్, పర్శరాములు , బండారి రాములు, నరసింహా రెడ్డి , కనగండ్ల శంకర్ తో పాటు స్థానికులు పాల్గొన్నారు.



## 'తెలంగాణ రైజింగ్-2047 ' సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపు
- ఈ నెల 25తో ముగియనున్న సర్వే

**కరీంనగర్, అక్టోబర్ 21 :** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలియ చేశారు.

## తెలంగాణ రైజింగ్‌కు సలహాలు

- ఈనెల 25 తో ముగియనున్న సర్వే

**హైదరాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి):**
ద తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన 'తెలంగాణ రైజింగ్– 2047 ' సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల నుండి దాదాపు మూడు లక్షలకు పైగా పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ – 2047 ' సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున వెబ్‌సైట్ లో సందర్శించి ప్రతీ ఒక్కరు తమ సలహాలు సూచనలను అందించాల్సింగా ఒక అధికార ప్రకటనలో తెలియ చేశారు.

## పోలీస్ క్రికెట్ టీమ్‌కు టైటిల్

**హైదరాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి):**
ఛామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలైట్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ట్రోఫీ ని పోలీస్ క్రికెట్ టీం గెలుపొందింది. అక్టోబర్ 9,10 తేదీల్లో ఉప్పల్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం లో జరిగిన ఈ టోర్నమెంట్ ఫైనల్లో టాలి వుడ్ టీం పై పోలీస్ క్రికెట్ టీం విజేతగా నిలిచింది. విన్నర్ టీమ్ కు లభించిన ఐదు లక్షలు, రన్నర్ టీమ్ కు లభించిన రూ.3లక్షల పాయల నగదు బహుమతిని పోలీసు అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకొని పోలీసు సంక్షేమ నిధికి అందచేస్తూ ఈ చెక్కును రాష్ట్ర ప్రభుత్వ హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శ సీవీ ఆనంద్ కు నేడు సచివాలయంలో నిర్వాహకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ క్రికెట్ టీమ్ సభ్యులతో పాటు, బీసీసీఐ, ప్రణవ గ్రూప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సకాలంలో ధాన్యం కొనుగోళ్లు

- రైతులకు కలెక్టర్ వినయ్ హామీ

**నిజామాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి):**
నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం పెగడపల్లిలో వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు. సకాలంలో ధాన్యం సేకరణ చేపట్టాలని అన్నారు. ద్దతు ధరలు చెల్లించి ధాన్యం సేకరించాలన్నారు. రైతులు కూడా తేమలేకుండా అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహ, ఎమ్మార్వో విట్టల్ పాల్గొన్నారు. ఇదిలావుంటే ధర్పల్లి మండలంలోని వాడి, మద్దుల్ తండా, హొన్నజీపేట్, ఇందల్వాయి మండలాల్లోని చంద్రాయన్ పల్లి, నల్లవెల్లి, గన్నారం గ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం ఉన్నట్టుండి వర్షం కురిసింది. ఈ వానకు కొనుగోలు కేంద్రాల్లో అరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. కోత దశకు చేరిన వరి పంట నేలకొరిగింది. చేతికి అందిన పంట కాస్త వర్షానికి తడిసిపోవడంతో అన్నదాతలు కన్నీటి పర్యంతమయ్యారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కర్షకులు కోరుతున్నారు. తమను ఆదుకోవాలని అధికారులను వేడుకున్నారు.

## పాములవాగు వంతెన పునరుద్ధరణ

- ప్రారంభమైన బస్సుల రాకపోకలు

**కామారెడ్డి, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి):**
ఇటీవల భారీ వర్షాలతో వచ్చిన వరదలకు కొట్టుకు పోయిన వంతెన పునరుద్ధరించారు. దీంతో వంతెనపై మళ్లీ రాకపోకలు ప్రారంభం అయ్యాయి. పాములవాగు వంతెన పనులు పూర్తి చేసి ఎల్లారెడ్డి నుంచి కామారెడ్డి వైపునకు బస్సులను అధికారులు మంగళవారం ప్రారంభించారు. ఎల్లారెడ్డి నుంచి కామారెడ్డి జిల్లా కేంద్రానికి బస్సులు వెళ్లే మార్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా పాములవాగు వంతెన కొట్టుకపోయింది. దీంతో ఈ మార్గంలో ఆర్టీసీ అధికారులు బస్సులను నిలిపేశారు. సీఎం రేవంత్ రెడ్డి వంతెనను సందర్శించి.. డైవర్షన్ రోడ్డు నిర్మించి రాకపోకలు పునరుద్ధరి స్తామని హామీ ఇచ్చారు. డైవర్షన్ రోడ్డు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు, ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించారు. ఆర్అండ్‌బీ అధికారులు డైవర్షన్ రోడ్డు పనులు పూర్తి చేయడంతో మంగళవారం నుంచి ఆర్టీసీ అధికారులు కామారెడ్డి నుంచి ఎల్లారెడ్డి, నిజాంసాగర్, పిట్లం బస్టాండ్ వరకు బస్సులను ఏర్పాటు చేశారు. దీంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అతడు గజ్జెకడితే జజ్జనకరి జనారే



- పూనాకాలు తెప్పించే పోచమ్మ పాత్రధారి
- రంగస్థలంపై రాణిస్తున్న కొరివి విజయ్
- ప్రైవేట్ టీచర్‌గా పనిచేస్తూనే కళామతల్లి సేవ
- ప్రజల్లో గుర్తింపు పొందిన గునుకుల కొండాపూర్ ముద్దుబిడ్డ
- చిన్నప్పటి నుంచీ కళలే ప్రాణంగా ముందుకు

**గన్నేరువరం, ప్రభాత జాగృతి :** రంగస్థలం.. ఈ పేరు వింటే ఈ తరానికి పెద్దగా రుచించదు.. పాటలు, దానికి తగ్గ డ్యాన్స్ లు తప్ప వీధి నాటకాలు అంటే అసలే పడదు. కానీ చిన్నప్పటి నుంచే రంగస్థల నాటకాలను చూస్తూ వాటిపై ఆసక్తి, మక్కువ పెంచుకున్న ఈ యువకుడు ఇప్పుడు 'నాటక'మే ప్రాణంగా కళామతల్లి సేవలో తరిస్తున్నాడు. అతడు గజ్జె కట్టి 'నల్ల పోచమ్మ'లా వేదికపై నడిచి వస్తుంటే.. ఒక్కో డైలాగ్ భావోద్వేగంతో చెప్తుంటే దేవుడు వచ్చే వాళ్లు ఎవరైనా ఉంటే పూనకాలతో ఊగిపోవాల్సిందే అంటే అతిశయోక్తి కాదు. గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన కొరివి రామస్వామి, సత్తవ్వ దంపతుల కొడుకు కొరివి విజయ్ స్థానికంగా ఉన్నత విద్యాభ్యాసం చేసి, ఎంబీఏ చదివారు. గునుకుల కొండాపూర్లోని వాగ్దేవి ప్రైవేట్ పాఠశాలలో టీచర్గా పనిచేస్తున్నారు. అతడికి చిన్నప్పటి నుంచే నృత్యం, కళలు అంటే ఎంతో ఇష్టం. ఊరిలో ఏదైనా కార్యక్రమం సందర్భంగా నిర్వహించే రంగస్థల నాటకాలను చూసి వాటిపై ఆసక్తి పెంచున్నాడు. ఓవైపు చదువుకుంటూనే మరోవైపు నాటకాలు వేయడంలో తర్ఫీదు పొందాడు. సంభాషణలను ఎంతో స్పష్టంగా చెప్పడంలో నేర్పు పొందాడు. ముఖ్యంగా 'నల్లపోచమ్మ' తల్లి క్యారెక్టర్ వేయడంలో ఆరితేరాడు. ఎంతగా అంటే కాలికి గజ్జెకట్టి.. మెడలో మాలలు వేసుకొని, చేతిలో త్రిశూలం పట్టి నడిచి వస్తుంటే నిజంగా నల్ల పోచమ్మనే నడిచి వస్తున్నదా? అన్నంతగా మనల్ని ఆ పాత్రలోకి తీసుకెళ్తాడు. ఆయన నల్ల పోచమ్మ కథ చెప్తూ పాటలు పాడుతుంటే విన్నవాళ్లకు పూనకాలు వస్తుంటాయి. ఎంబీఏ వరకు పూర్తి చేసి ప్రైవేట్ పాఠశాల టీచర్గా పనిచేస్తూనే రంగస్థలం వేదికగా తనలోని అంతరంగాన్ని ఆవిష్కరిస్తున్నాడు. నాటకాల్లో పాత్రధారిగా తనదైన వాక్పటిమతో మండలవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందాడు. పేద కుటుంబానికి చెందిన విజయ్ ఓవైపు కష్టాలు పడుతూనే చదువు పూర్తి చేసి ఇప్పుడు ఓ ప్రైవేట్ పాఠశాలలో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నాడు. ఇటు



# ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులే

- విధి నిర్వహణ కోసం ఎందరో కుటుంబాలకు దూరం
- సమాజంలో శాంతిభద్రతలతోనే పెట్టుబడుల రాక
- పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల కఠిన వైఖరి
- ఈగిల్, శక్తి విభాగాల ఏర్పాటుతో ఆధునికంగా పోలీస్ శాఖ
- డ్రగ్స్,గంజాయి, ఎర్రచందనం ముఠాల ఆటకట్టేల కృషి
- పోలీస్ అమరుల దినోత్సవం సందర్భంగా చంద్రబాబు నివాళి





**అమరావతి, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి):** ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులేనని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విధి నిర్వహణ కారణంగా తమ కుటుంబంతో సరిగా గడపలేని పరిస్థితి వారిదని చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని 6వ బెటాలియన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత పోలీసు అమరవీరుల స్తూపం వద్ద సీఎం నివాళులర్పించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి మాట్లాడారు. 1959 అక్టోబర్ 21న మన సీఆర్‌పీఎఫ్ దళాలు వీరోచిత పోరాటం చేశాయి. చైనా సైనికులపై పోరాడి 10 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూ అమరవీరుల సంస్మరణ దినం నిర్విహించు కుంటున్నాం. వారి త్యాగాలను గుర్తుచేసుకుంటూ మనమంతా స్ఫూర్తి పొందుతున్నాం అన్నారు. సమాజంలో అలజడులు ఉంటే పెట్టుబడులు రావు. శాంతిభద్రతల విషయంలో రాజీపడకుండా పనిచేస్తున్నాం. నేరరహిత సమాజం కోసం అందరూ పనిచేయాల్సిన అవసరముందని సిఎం అన్నారు. సాంకేతికంగా పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నాం. సైబర్ నేరాలు, వైట్ కాలర్ నేరాలు పెరిగాయి. సీసీ కెమెరాలు, డ్రోన్లు, గూగుల్ టేకౌట్‌లు విస్తృతంగా ఉపయోగించుకోవాలి. పోలీసు యంత్రాంగానికి సీసీ కెమెరాలు మూడో కన్నులా పనిచేస్తాయి. ఎవరు, ఎక్కడ, ఏ తప్పు చేసినా ఆధారాలతో పట్టుకునే పరిస్థితి రావాలి. ఈగల్, శక్తి బృందాల ఏర్పాటుతో రాష్ట్ర పోలీసు వ్యవస్థ ఆదర్శంగా నిలిచింది. డ్రగ్స్, గంజాయి స్థావరాలను గుర్తించి ధ్వంసం చేస్తున్నాం. స్మగ్లింగ్‌ను పోలీసులు అరికడుతున్నారు. ఎర్రచందనం దొంగల ఆట కట్టిస్తున్నారని అన్నారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడవద్దు ఈ ఏడాది దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారు. అమరులైన పోలీసుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. ప్రజల రక్షణ కోసం పోలీసులు తమ ప్రాణాలు సైతం పణంగా పెడుతున్న పరిస్థితిని చూస్తున్నాం. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజాన్ని అణచివేయడంలో పోలీసులు మంచి పేరు తెచ్చుకున్నారు. ప్రజల కోసం పరుగులు పెడుతూ విధులు నిర్వహిస్తున్నారు. తమ సంతోషాన్ని త్యాగం చేసి పోలీసులకు సహకరిస్తున్న కుటుంబసభ్యులకు సెల్యూట్ చేస్తున్నా. పోలీసులంటే కఠినంగా ఉంటారను కుంటారు. కానీ మానవత్వంతో వ్యవహరించేది వాళ్లే. విజయవాడలో పిల్లలు చెప్పులు లేకుండా వెళ్తుంటే పెనమలూరు హెడ్‌కానిస్టేబుల్ చెప్పులు కొనిచ్చారు. ప్రజలు ఆస్తులు కాపాడాలనే తపన పడే సిబ్బంది ఉన్నారు. మానవత్వంతో స్పందించే పోలీసు అధికారులు ఉన్నారని ఈ సందర్భంగా వివరించారు. క్రిమినల్స్ సైబర్ టెక్నాలజీలో అప్డేట్ అవుతున్నారు. వారి కంటే ముందుండకపోతే నేరాలను కట్టడి చేయలేం. గూగుల్ పెట్టుబడులు రాష్ట్రంపై నమ్మకంతోనే విశాఖకు వచ్చాయి. ప్రాణం తాత్కాలికం.. చేసే పని శాశ్వతం. సమాజంలో అశాంతి సృష్టించడానికి రాజకీయ ముసుగులో కొత్త నేరాలు చేస్తున్నారు. రాజకీయ కుట్ర, ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. కుల, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం జరుగుతోంది. సోషల్ మీడియా పెద్ద ఛాలెంజ్‌గా మారింది. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. దీనివల్ల ఎంతో మంది కుమిలిపోతున్నారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం.. నేరస్థులపై కఠినంగా ఉండాలి. శాంతి భద్రతల విషయంలో రాజీ పడవద్దు. నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి. ప్రభుత్వానికి, ప్రజలకి అండగా ఉండాలి. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. పోలీసులకు బీమా కల్పించి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. హోంగార్డులకు హెల్త్ ఇన్సూరెన్స్ ఇస్తాం. పోలీసులకు డీఏలతో పాటు సరెండర్ లీవులు ఇస్తున్నాం. 6,100 మంది కానిస్టేబుళ్లను నియమించాం. 2047 నాటికి దేశంలో ఏపీ నంబర్ 1గా ఉండాలి. అన్ని రకాల భద్రత ఉంటేనే ఇది సాధ్యం అని సీఎం చంద్రబాబు అన్నారు.

# గెలిచిన వారు ఏ పార్టీలో ఉన్నారో ?

(మొదటి పేజీ తరువాయి)

చెబుతున్నారని ధ్వజమెత్తారు. దానం నాగేందర్ పేరు కాంగ్రెస్ పార్టీ క్యాంపెయినర్ల లిస్టులో ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. దానం నాగేందర్ ఏ పార్టీలో గెలిచారు, ఏ పార్టీకి ప్రచారం చేస్తున్నాడని నిలదీశారు. ఏఐసీసీ అంటే.. ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీలో గెలిచిన వాళ్లను తీసుకుని, వాళ్ల పార్టీ క్యాంపెయినర్ల జాబితాలో పెట్టారని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ హైదరాబాద్‌ను గాలికొదిలేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బస్తీ దవాఖానలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. హైదరాబాద్‌ను రేవంత్ గాలికి వదిలేశారని చెప్పారు. ప్రజల ఆరోగ్యం మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులతో కలిసి ఖైరతాబాద్ లోని ఇబ్రహీంనగర్ బస్తీ దవాఖాన, అంగన్‌వాడీ కేంద్రాని సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానలో సదుపాయాలను పరిశీలించారు. మందులు, పరికరాల పని తీరు, దవాఖానలో అందుతున్న వైద్య సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ నలువైపులా నాలుగు టిమ్స్ దవాఖానలను ప్రారంభించిందని చెప్పారు. 90 శాతం పనులు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 10 శాతం పనులు చేయడానికి ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని మండిపడ్డారు. బస్తీ దవాఖానలను రేవంత్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా తమకు 4 నెలలుగా జీతాలు రావడం లేదని, జీతాల విషయంలో ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని మహిళా డాక్టర్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో సమస్యలపై ఆరా తీశారు. చిన్నారులకు చా÷-లకెట్లు పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నాడు కేసీఆర్ హయాంలో ప్రజలకు, ముఖ్యంగా పేదలు అందరికీ అందుబాటులో ఉండేలా 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారని తెలిపారు. వాటితో పాటు తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్‌లను ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా పరీక్షలు కూడా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బస్తీ దవాఖానాలను నిర్లక్ష్యం చేసి, ప్రజారోగ్యాన్ని పూర్తిగా పక్కన పెట్టేశారని విమర్శించారు. నాలుగు ఐదు నెలలుగా బస్తీ దవాఖానాలో పనిచేసే సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని చెప్పారు. బస్తీ దవాఖానల్లో మందు గోలీలు కూడా అందుబాటులో లేవన్నారు. ప్రజారోగ్యం అంటే రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం శ్రద్ధ ఉన్నదో దీనితో అర్థమవుతుందన్నారు.

# అడ్డూఅదుపులేని బంగారం ధరలు

- తులం ధర మరో మూడువేలు పెరుగుదల

**హైదరాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి):** దేశీయ విపణిలో బంగారం, వెండి ధరలు మరోసారి భారీగా పెరిగాయి. క్రితం రోజుతో పోలిస్తే పసిడి ధర మంగలశారం దాదాపు రూ.3వేలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి పుత్తడి ధర రూ.1.34 లక్షలు దాటింది. అటు వెండి ధర కూడా కేజీపై దాదాపు రూ.4వేలు పెరగడం గమనార్హం. హైదరాబాద్‌లో 10 గ్రాముల బంగారం ధర (24 క్యారెట్లు) రూ.1,31,600 పలికింది. మంగళవారం ఆ మొత్తం రూ.1,34,500కు చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,21,000గా ఉంది. మరోవైపు కిలో వెండి ధర సోమవారం రూ.1,67,300 పలికింది. నేడు ఆ ధర రూ.1,71,200కు పెరిగింది. గతవారం రూ.1.85 లక్షల వరకు ఎగబాకిన వెండి ధర ఆ తర్వాత కాస్త తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు మళ్లీ గిరాకీ పెరగడంతో బంగారం, వెండి ధరలు మరోసారి పరుగులు పెడుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,335 డాలర్లు పలుకుతోంది. ఔన్సు వెండి ధర 51 డాలర్ల పైనే ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చితి, రష్యా ఉక్రెయిన్ యుద్ధం, అమెరికా టారిఫ్‌లు, డాలర్ విలువ తగ్గిపోతుండటం వంటి పరిణామాలతో పసిడిలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గుచూపుతున్నారు.

# ఆరోగ్య రంగంలో హుస్నాబాద్ అభివృద్ధి

- ఆసుపత్రి నిర్మాణం తరవాత పూర్తిస్థాయి స్టాఫ్ : మంత్రి పన్నం



**సిద్దిపేట, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి):** హుస్నాబాద్‌ను ఆరోగ్యరంగంలో నెంబర్ వన్ కేంద్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో ఎనిమిది మంది వైద్యులు పనిచేస్తున్నారని, కొత్త భవనం పూర్తి కాగానే 38 మంది డాక్టర్లు విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం సందర్శించారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న 250 పడకల ఆసుపత్రి భవనాన్ని పరిశీలించిన మంత్రి, నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సుమారు 82 కోట్ల రూపాయల వ్యయంతో ఆధునాతన సదుపాయాలతో కూడిన 250 పడకల హాస్పటల్ నిర్మాణం జరుగుతోంది. హుస్నాబాద్‌లో నర్సింగ్ కాలేజీ స్థాపనకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 'మహాసముద్రం గండి పనులు టూరిజం అభివృద్ధి కోసం వేగంగా కొనసాగుతున్నాయి. గౌరవెల్లి కాలువల పనులకు భూసేకరణ జరుగుతోంది. రైతులు అందరూ సహకరించాలని కోరుతున్నాను అని తెలిపారు. ఇక మహిళా సంఘాల అభ్యున్నతికి పొన్నం సత్తయ్య ట్రస్టు ద్వారా 13 రకాల వస్తువులతో కూడిన స్టీల్ పాత్రలను పంపిణీ చేసినట్లు తెలిపారు. 'ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, ప్రాజెక్టులు, ఇన్ఫ్రాస్టక్చర్.. అన్ని రంగాల్లో హుస్నాబాద్ అభివృద్ధికి కృషి చేస్తున్నాం' అని మంత్రి స్పష్టం చేశారు.

# గత్యంతరం లేని పరిస్థితుల్లో కాల్పులు

- రియాజ్ మృతిపై సిపి సాయిచైతన్య

**నిజామాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి):** గత్యంతరం లేని పరిస్థితుల్లోనే రియాజ్‌పై పోలీసులు కాల్పులు జరపాల్సి వచ్చిందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్పష్టం చేశారు. పోలీసులపై దాడి క్రమంలో ఈ ఘటన జరిగిందన్నారు. రియాజ్ మృతి గురించి సీపీ సాయి చైతన్య వివరాలను వెల్లడించారు. ఉదయం ఆసుపత్రిలో నిందితుడు రియాజ్ గొడవ చేశాడు. ఆసుపత్రిలో అద్దం పగలకొట్టి అందరిపై తిరగబడ్డాడు. విధుల్లో ఉన్న ఆసుపత్రి సిబ్బంది, పోలీసులపై రియాజ్ తిరగబడ్డాడు. గోల చేస్తున్న రియాజ్‌ను బెడ్‌పై పడుకోబెట్టే ప్రయత్నం చేశారు. కానిస్టేబుల్ దగ్గరున్న తుపాకీ లాక్కుని ట్రిగ్గర్ నొక్కే ప్రయత్నం చేశాడు. తుపాకీ కింద పడేయాలని ఆర్ఐ హెచ్చరించినా రియాజ్ వినలేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే రియాజ్‌పై ఆర్ఐ కాల్పులు జరిపారు. ఆర్ఐ కాల్పులు జరపగానే రియాజ్ నేలపై పడిపోయాడు. ఘటనపై కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నాం అని సాయి చైతన్య తెలిపారు.

# రాజమండ్రిలో దారుణ ఘటన

- హాస్టల్‌లో ఉంటున్న బాలికను తీసుకెళ్లి అత్యాచరం

**రాజమండ్రి, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి):** రాజమండ్రిలో దారుణం చోటుచేసుకుంది. మాయమాటలతో బయటకు తీసుకువెళ్లి పదో తరగతి హాస్టల్ విద్యార్థినిపై ఓ యువ కుడు అత్యాచారం చేసిన ఘటన కలకలం రేపుతుంది. బాధితురాలు ఫిర్యాదు మేరకు రాజమండ్రి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫోక్సో కేసు నమోదైంది. నిందితుడు అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంకు చెందిన అజయ్‌గా పోలీసులు గుర్తించారు. రాజమండ్రి టూ టౌన్ సీఐ శివ గణేశ్ ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజమండ్రి లోని ఓ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థిని సోమవారం సాయంత్రం అన్నయ్య వచ్చా డని, సబ్బులు తెచ్చుకోవాలని హాస్టల్ వార్డెన్‌కు చెప్పి బయటకు వెళ్ళింది. పరిచయం ఉన్న అజయ్ అనే యువకుడు మాయమా టలు చెప్పి గోదావరి గట్టుకు బైక్‌పై తీసుకువెళ్లాడు. అజయ్ వెంట బైక్‌పై మరో యువకుడు వచ్చాడు. ఆ బాలిక పట్ల అసభ్య ప్రవర్తిస్తూ, మాయమాటలతో అజయ్ రైల్వే స్టేషన్ రోడ్లో ఓ లాడ్జికు తీసుకువెళ్లాడు. రూమ్‌లో బాలికపై అజయ్ అత్యాచారం చేశాడు. ఆ తర్వాత ఆ అమ్మాయిని బైక్‌పై తీసుకువచ్చి దేవీచౌక్‌లో దింపివేశాడు. విద్యార్థిని హాస్టల్ లోనికి వెళ్లిపోయింది. అమ్మాయి కంగారు పడటం సహా మెడ, పెదాల పైన గాట్లు ఉండేసరికి అనుమానం వచ్చి వార్డెన్ ప్రశ్నించింది. దాంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

# నగలకోసం దుర్మార్గం

- ఒంటరి మహిళను చంపి నగలతో ఉడాయింపు

**కామారెడ్డి, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి):** ఒంటిపై ఉన్న ఆభరణాల కోసం వృద్ధురాలిని హత్య చేసాడో దుండగుడు. ఒంటరి మహిళను చూసి దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం అంకోల్ తండాలో మంగళవారం కలకలం రేపింది. ఎస్సై రాఘవేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. అంకోల్ తండాకు చెందిన రాధిబాయి (67)ఒంటరిగా నివసిస్తోంది. సోమవారం దీపావళి పండుగ సందర్భంగా అదే గ్రామానికి చెందిన తన సోదరి లక్ష్మి.. తనను పూజకు తీసుకెళ్లేందుకు ఇంటికి వెళ్లింది. తలుపులు కొట్టి పిలిచినా ఆమె స్పందించకపోవడంతో కిటికీ నుంచి చూసింది. అదే గ్రామానికి చెందిన వ్యక్తి మెగవాత్ సవాయిసింగ్ రాధిబాయి ఇంట్లో ఉండడాన్ని గమనించింది. అతడు రాధిబాయి తలపై మూడు సార్లు కొట్టి ఆమె రెండు చేతులకు ఉన్న కడియాలను లాక్కొని తలుపులు తెరిచాడు. అప్పటికే అక్కడికి వచ్చిన లక్ష్మిని గమనించాడు. ఆమెను కొట్టి అక్కడి నుంచి పారిపోయాడు. గమనించిన బంధువులు, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. బాన్సువాడ పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తు చర్యగా పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేస్తున్నారు. రాధిబాయి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రాధిబాయి భర్త కొన్నేళ్ల కిందట మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 6 నెలల క్రితం ఓ కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.

# దీపావళి నాడు విషాదం

- బైకర్‌ను ఢీకొట్టిన కారు..బాలుడు మృతి

**హైదరాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి):** రంగారెడ్డి జిల్లా నార్సింగి మండలంలోని పుప్పాల గూడ అల్కాపూరీ కాలనీలో సోమవారం రాత్రి విషాదకర ఘటన చోటుచేసుకుంది. టపాసులు కొనుగోలు చేసి ఇంటికి తిరిగి వస్తున్న తండ్రికొడుకుపై వేగంగా దూసుకొచ్చిన కారు బీభత్సం సృష్టించింది. పుప్పాలగూడ ప్రాంతానికి చెందిన వ్యక్తి తన కుమారుడు కుశల జోయల్‌తో కలిసి బైక్‌పై ఇంటికి వస్తుండగా, ఎదురుగా వచ్చిన కారు బైక్‌ను ఢీ కొట్టింది. వేగంగా ఢీకొనడంతో బాలుడు రోడ్డుపై పడిపోగా, అదే కారు అతనిపై నుంచి దూ సుకెళ్లింది. తండ్రి తీవ్రంగా గాయపడ్డాడు. తక్షణమే స్థానికులు స్పందించి, గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. అయితే మార్గమధ్యంలోనే బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాదం నెలకొంది. కారు నడిపిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు నార్సింగి పోలీసులు తెలిపారు.

# పూర్తి ఆరోగ్యంగా చిన్నారి గీతా సహస్ర

**గ్రామంలో సాధారణంగానే ప్రజల ఆరోగ్య పరిస్థితి**

**ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**అవగాహన లేమితోనే సోషల్ మీడియాలో ప్రచారం**

**అన్ని శాఖల అధికారులు సమర్థవంతంగా సేవలందిస్తున్నారు**

**ఎవరైనా సరిగా స్పందించకుంటే కలెక్టరేట్‌కు సమాచారమివ్వొచ్చు**


**పెనుగంచిప్రోలులో కలెక్టర్ లక్ష్మీశ మూడు గంటల పర్యటన**



వైరల్ ఇన్ఫెక్షన్ సోకడంతో చికిత్స తీసుకొన్న చిన్నారి పూర్తిగా కోలుకుందని, గ్రామంలో ఎక్కడా మరో కేసు నమోదు కాలేదని, ప్రజల ఆరోగ్య పరిస్థితి సాధారణంగానే ఉందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.
మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ.. వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో కలిసి పెనుగంచిప్రోలులో మూడు గంటలపాటు పర్యటించారు. తొలుత వైరల్ ఇన్ఫెక్షన్ సోకి.. చికిత్సతీసుకొని పూర్తిగా కోలుకున్న చిన్నారి గీతా సహస్ర ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు, స్థానిక ప్రజలతో మాట్లాడారు. స్థానికంగా మంచి నీటి సరఫరా వ్యవస్థను, ట్యాంకును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికే ప్రత్యేక బృందాలు రెండు రౌండ్ల ఇంటింటి సర్వేను పూర్తిచేశాయని.. వైద్యాధికారులు మరో 24 గంటలపాటు ఇక్కడ మరో ప్రత్యేక సర్వే నిర్వహిస్తారని తెలిపారు. చిన్నచిన్న ఆరోగ్య సమస్యల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఏదైనా సమస్య వస్తే వెంటనే ఏఎన్ఎం, ఆశా సహకారంతో స్థానిక వైద్యాధికారులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచించారు. కొందరు చిన్న సమస్యలను సైతం తెలిసీతెలియక అవగాహన లేమితో సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని.. దీనివల్ల ప్రజలు కలవరపాటుకు గురవుతున్నారన్నారు. జిల్లాలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సేవలందిస్తున్నారని.. ఎవరైనా సరిగా స్పందించకుంటే తమకు సమాచారమివ్వొచ్చని, అధికారుల బృందాన్ని నేరుగా ఇళ్లకే పంపించడం జరుగుతుందన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని.. ఈ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయనున్నట్లు తెలిపారు.
ప్రైవేటు ఖాళీ స్థలాల్లో ఇష్టానుసారం చెత్త వేయకుండా, కంపచెట్లు పెరగకుండా చూసేందుకు ఆయా స్థలాల యజమానులకు గ్రామపంచాయతీ ద్వారా నోటీసులు ఇస్తున్నామన్నారు. తాగునీటిని ఎప్పటి కప్పుడు పరీక్షించి ప్రజలకు అందించేలా నిర్దిష్ట మార్గదర్శకాలతో అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. పెనుగంచిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ లక్ష్మీశ తనిఖీ చేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు రోగులను పలకరించి.. ఆసుపత్రిలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోగిపైనా ప్రత్యేకంగా పర్యవేక్షణ ఉంచి ఆరోగ్య సేవలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ ఆసుపత్రి వైద్యాధికారులకు, సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని తదితరులు ఉన్నారు.







# నేటినుంచి చంద్రబాబు దుబాయ్ పర్యటన

**మూడ్రోజులపాటు పారిశ్రామికవేత్తలతో భేటీ**

**విశాఖ సిఐఐ సదస్సుకు స్వయంగా ఆహ్వానం**

అమరావతి, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి):
నేటినుంచి మూడు రోజుల పాటు యూఏఈలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. పెట్టుబడుల సాధన కోసం యూఏఈలో ముఖ్యమంత్రి బృందం పర్యటన చేపట్టనుంది. వచ్చే నెల 14-15వ తేదీల్లో విశాఖలో జరగనున్న పార్టనర్షిప్ సమ్మిట్‌కు వివిధ సంస్థల ప్రతినిధులను చంద్రబాబు స్వయంగా ఆహ్వానించనున్నారు. మూడు రోజుల పర్యటన కోసం బుధవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి సీఎం చంద్రబాబు దుబాయ్ వెళ్లనున్నారు. 3 రోజుల్లో వివిధ అంతర్జాతీయ సంస్థల యాజమాన్యాలు, ప్రతినిధులతో వన్ టు వన్ మీటింగులకు ముఖ్యమంత్రి హజరు కానున్నారు. పారిశ్రామికవేత్తలతో పాటు యూఏఈకి చెందిన ప్రభుత్వ ప్రతినిధులతోనూ భేటీ కానున్నారు. రేపు దుబాయ్‌లో సిఐఐ రోడ్ షో కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొనున్నారు. దుబాయ్‌లో మూడవ రోజు ఎపి ఎన్÷-ఆర్‌టి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొనున్నారు. తొలి రోజు పర్యటనలో భాగంగా 22వ తేదీ ఐదు కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ కానున్నారు. శోభా గ్రూప్, షరాఫ్ డీజీ, ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, లూధా గ్రూప్, దుబాయ్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థలకు చెందిన ప్రతినిధులతో రేపు సీఎం చంద్రబాబు సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. ఇండస్ట్రియల్, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్, వేర్ హౌసింగ్ సదుపాయాలు, పోర్టులు-షిప్ మేనేజ్మెంట్ వంటి రంగాల్లో పెట్టుబడులపై ఆయా సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు చర్చించనున్నారు. అంతేకాకుండా, పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం పలు ప్రాంతాలను సందర్శించనుంది. చంద్రబాబుతో పాటు దుబాయ్ పర్యటనలో మంత్రులు టిజి భరత్, బిసి జనార్ధన్ రెడ్డి, సీఎం సెక్రటరీ కార్తికేయ మిశ్రా, ఇండస్ట్రీస్ సెక్రటరీ యువరాజ్, ఏపీ ఇడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రి రెడ్డి పాల్గొననున్నారు. నవంబర్‌లో నిర్వహించే విశాఖ పార్టనర్షిప్ సమ్మిట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం.. పారిశ్రామిక వేత్తలను ఆకట్టుకునేందుకు ఇప్పటికే సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో సీఎం చంద్రబాబు, నారా లోకేష్ రోడ్ షోలు నిర్వహించారు.


# అమరావతి నిర్మాణంలో అమృత్ పథకం

**281 పనులకు రూ.10,319. 93 కోట్ల నిధులు**

**ఆదేశాలు జారీ చేసిన మున్సిపల్ శాఖ**



రాజధాని అమరావతి నిర్మాణంతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా పట్టణాలలో తాగునీరు, డ్రైనేజీ సదుపాయాలను మెరుగు పరచడానికి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. అమృత్ 2.0 పథకం కింద 281 పనులకు రూ.10,319. 93 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు మున్సిపల్ శాఖ తెలిపింది. ఈ మేరకు మున్సిపల్ పరిపాలన శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఏపీయూఎఫ్ఐడీసీ, పబ్లిక్ హెల్త్, గ్రీన్ బిల్డింగ్స్ కార్పొరేషన్లకు ఈ పనుల నిర్మాణంతోపాటు నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు జారీ చేసి ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. మరోవైపు ఈ పనులు తీసుకునే సంస్థలు.. ఒప్పందం సమయంలో కొంత మొత్తం సెక్యూరిటీగా చెల్లించాలనే నిబంధనను విధించింది. ఈ పనులు సాగుతున్న సమయంలో ఈ నిధులు కట్ చేయకుండా మాఫీ చేసేందుకు అనుమతి సైతం ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం, పట్టణాల వాటా కోసం అవసరమైన నిధులను సేకరించేందుకు ంఖజఈఎఆఅకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇది రాష్ట్ర పట్టణాభివృద్ధి చరిత్రలోనే అతి పెద్ద పెట్టుబడి పెట్టిన ప్రాజెక్ట్‌గా రికార్డుల్లో నమోదవనుంది.అయితే మొత్తం ప్రాజెక్టు ఖర్చులో కేంద్రం రూ. 2, 470 కోట్లు.. రాష్ట్ర ప్రభుత్వం రూ.2, 490 కోట్లు విడుదల చేయను న్నాయి. ఇక ఫైనాన్స్ కమిషన్ నిధులు రూ. 925 కోట్లు విడుదల చేయనుంది. పట్టణాల వాటా రూ. 590 కోట్లుగా నిర్ధారించింది. అంతా కలిపి ప్రాజెక్టు క్యాపెక్స్ రూ.6, 477 కోట్లుగా.. దీనికి 10 ఏళ్ల నిర్వహణ ఖర్చు రూ.1, 499 కోట్లుగా నిర్ణయించింది. క వడ్డీ ఖర్చు కింద రూ. 2,344 కోట్లు భారం పడనుంది. ఈ మొత్తం ప్రాజెక్టు విలువ రూ.10, 319. 93 కోట్లు.



# లక్ష్మీనాయుడి హత్య బాధాకరం



**ఆర్థిక లావాదేవీల వల్లే లక్ష్మీ నాయుడి హత్య**

**నిందితుడికి బెయిల్ రాకుండా శిక్షపడేలా చేస్తాం**

**హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి**

**భీమవర్ డిఎస్పీపై డిప్యూటి సిఎం ఆరాలో తప్పులేదని వ్యాఖ్య**

కందుకూరులో లక్ష్మీ నాయుడి హత్య బాధాకరం అని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని పరామర్శించాం అని తెలిపారు. ఆర్థిక లావాదేవీల వల్లే లక్ష్మీ నాయుడి హత్య జరిగిందని, నిందితుడికి బెయిల్ రాకుండా శిక్షపడేలా చేస్తాం అని చెప్పారు. 'కందుకూరులో లక్ష్మీ నాయుడు హత్య బాధాకరం. సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి నారాయణతో కలిసి తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని పరామర్శించాము. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కూడా ఉన్నారు. కుటుంబ నేపథ్యం అంతా చూశాం. హత్య కేవలం ఆర్థిక లావాదేవీల కారణంగానే జరిగింది. మంచి స్నేహితులుగా ఉండి వ్యాపారం చేసుకున్నారు. చిన్న ఆర్థిక లావాదేవీలతో వీరి మధ్య విభేదాలు వచ్చాయి. విభేదాలు హత్యకు దారి తీసింది. కార్ దాడితో ఇంత దారుణంగా హత్య చేసే పరిస్థితి రాకూడదు. నిందితుడికి శిక్ష పడాలని లక్ష్మీ నాయుడు భార్య కోరారు. నిందితుడికి బెయిల్ రాకుండా శిక్ష పడేలా చూస్తాం. హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించాం' అని హోంమంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ గారు డీజీపీని నివేదిక అడగడంలో ఎలాంటి తప్పులేదు అని, తనకు వచ్చిన సమాచారాన్ని పవన్ వెల్లడించడంలో తప్పేముందని హోంమంత్రి అనిత ప్రశ్నించారు. డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్ గారు
డిఎస్పీపై నివేదిక కోరవచ్చు, అందులో తప్పేంటి. భీమవరం డిఎస్పీ వ్యవహార శైలికి సంబంధించి నివేదిక హోంశాఖ దగ్గర ఉంది. డిప్యూటీ సీఎంగా పవన్.. డీజీపీని నివేదిక అడగడంలో ఎలాంటి తప్పు లేదు. తనకు వచ్చిన సమాచారాన్ని పవన్ వెల్లడించడంలో తప్పేముంది. కూటమి ప్రభుత్వంలో శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తున్నాం. మాకు మాకు ఎలాంటి ఇగోలు లేవు. డీఎస్పీ జయసూర్యకు సంబంధించిన నివేదిక మా వద్ద ఉంది. తగిన చర్యలు తీసుకుంటాం' అని హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పారు.

# సుందర్ పిచాయ్ భారత్‌లో పెట్టుబడులు

**తమిళనాడు రచ్చపై ఎక్స్ వేదికగా లోకేశ్ స్పందన**

గూగుల్ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న క్రమంలో వస్తున్న విమర్శలను మంత్రి లోకేశ్ తిప్పి కొట్టారు. గూగుల్ కంపెనీ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతోంది. కొద్దిరోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ మాట్లాడుతూ వైజాగ్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వైజాగ్‌ను అద్భుతమైన నగరం అంటూ ప్రశంసలు కురిపించారు. అయితే, ఏపీలో గూగుల్ కంపెనీ డేటా సెంటర్ ఏర్పాటు చేయటంపై తమిళనాడులో రచ్చ మొదలైంది. అధికార డీఎంకే, ప్రతిపక్ష ఏఐఏడీఎంకేల మధ్య రచ్చ జరుగుతోంది. రెండు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. సుందర్ పిచాయ్ తమిళ వ్యక్తి అయినప్పటికీ గూగుల్ పెట్టుబడులను ఏపీలో పెడుతున్నాడని, స్టాలిన్ సర్కార్ పెట్టుబడులు తేలేక పోయిందని ఏఐఏడీఎమ్‌కే విమర్శలు చేస్తోంది. తమిళనాడులో జరుగుతున్న ఈ రచ్చపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ వీడియోను షేర్ చేశారు. వీడియోలో ఏఐఏడీఎంకే నాయకుడు మాట్లాడుతూ.. 'గూగుల్ కంపెనీ ఆంధ్రాలో పెట్టుబడులు పెడుతోంది. ఆ గూగుల్ కంపెనీ సీఈఓ సుందర్ పిచాయ్ మన మధురైకి చెందిన వాడు. ప్రభుత్వం గూగుల్‌కు అవకాశం ఇచ్చి ఉంటే మన రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వచ్చేవి' అని అన్నారు. దీనిపై అధికార పార్టీ నాయకుడు స్పందిస్తూ..'జయ లలిత నిర్లక్ష్యం కారణంగానే చాలా కంపెనీలు ఆంధ్రాకు వెళ్లిపోయాయి' అని అన్నారు. డీఎంకే, ఏఐఏడీఎంకే నాయకుల కామెంట్లపై నారా లోకేష్ స్పందిస్తూ.. ' సుందర్ పిచాయ్ ఏపీని కాదు.. భారత్‌ను పెట్టుబడుల కేంద్రంగా ఎంచుకున్నారు' అని స్పష్టం చేశారు.




# ఆటో యూనియన్ అధ్యక్షులుగా అనుమండ్ల మల్లేశం ఏకగ్రీవం

గన్నేరువరం, అక్టోబర్ 21 (ప్రభాత జాగృతి):
జంగపల్లి ఎక్స్ రోడ్ ఆటో యూనియన్ ఎలక్షన్లలో ఆటో యూనియన్ సభ్యులందరి ఆధ్వర్యంలో అధ్యక్షులుగా అనుమండ్ల మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సొల్లేటి ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా అమ్మిగల్ల జేమ్స్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి రాజ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా వంగ తిరుపతి, కోశాధికారిగా పిస్క నరేందర్, కార్యవర్గ సభ్యులుగా అమ్మిగల్ల అజయ్, సుధగోని వెంకటేష్, బుర్ర ప్రతాప్, అటకం సందీప్, అమ్మిగల్ల కొమురయ్య, మహంకాళి పరశురాం, ఊరడి జంపిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనమీద నమ్మకంతో తనను అధ్యక్షుడుగా ఎన్నుకున్న ఆటో యూనియన్ సభ్యులకు అనుమాండ్ల మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు.

# కోనసీమ బాణాసంచా పేలుడు ఘటన

**మృతుల కుటుంబాలకు 15 లక్షల చొప్పున పరిహారం**

**సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశం**

అంబేద్కర్ కోనసీమ జిల్లా పేలుడు ఘటనలో మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున పరిహారం అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. సచివాలయంలో సీఎం చంద్రబాబుతో భేటీ అయిన హోం మంత్రి అనిత, అధికారులు సురేష్, ఆకే రవికృష్ణ బాణసంచా పేలుడు ఘటనకు సంబంధించిన నివేదికను సీఎంకు అందించారు. ఒకే షెడ్డులో ఒకే చోట 14 మంది కార్మికులు మెటిరీయల్ మాన్యుఫాక్చరింగ్ చేశారని, హార్డ్ మెటీరియల్ వాడటం వల్లే స్పార్క్ వచ్చి, మాన్యుఫాక్చరింగ్ జరుగుతున్న ప్రాంతంపై పడిందని నివేదికలో అధికారులు పేర్కొన్నారు. ఏ మాత్రం నిబంధనలు పాటించలేదని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నివేదికను పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, లైసెన్సు ఇచ్చే ముందు నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనేది అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలని సూచించారు. తయారీ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. ఎక్స్ ప్లోజివ్ మెటీరియల్ పై నియంత్రణ కోసం ఇక నుంచి ఆన్ లైన్ ద్వారానే కొనుగోళ్లు జరిగేలా చూడాలన్న ముఖ్యమంత్రి బాణసంచా కోసం ఉపయోగించే పదార్ధాల కొనుగోళ్లు, తయారీపై పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.

# ఘనంగా దీపావళి వేడుకలు




6
ఇది ప్రజా సమస్యల... పరిష్కార సారథి
ప్రభాత జాగృతి
ప్రజా చైతన్య... రథ సారథి
బుధవారం
22 సెప్టెంబర్
2025
GENERAL NEWS
www.prabhathajagruthi.com
Follow :

# సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఈశ్వరయ్య

**రామకృష్ణ స్థానంలో కొత్తగా ఎంపిక**

ఆంధ్రప్రదేశ్‌లోని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియాసీపీఐలో ముఖ్యమైన మార్పు జరిగింది. ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రామకృష్ణ స్థానం లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఇక ఈశ్వరయ్య వ్యవహరిస్తారు. గత 11 సంవత్సరాలుగా ఈ పదవిని నిర్వహిస్తున్న కె. రామకృష్ణ స్థానంలో ఈశ్వరయ్య బాధ్యతలు చేపట్టనున్నారు. రైతు సంఘం నాయకుడిగా పనిచేసిన ఈశ్వరయ్య.. పలు ప్రజా సమస్యలపై పోరాడి ఇప్పుడు ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి స్థాయికి వచ్చారు. ఇలా ఉండగా, విజయవాడలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అనంతరం రాజా మీడియాతో మాట్లాడారు. 'నేడు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం విజయవాడలో నిర్వహించాం. నూతన రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నాం. రామకృష్ణ దశాబ్దం పాటు కార్యదర్శిగా సేవలు అందించారు. ఎ.ఐ.వై.ఎఫ్ విద్యార్థి విభాగం నుంచి ఈశ్వరయ్య పని చేస్తున్నారు. కడప జిల్లాకు చెందిన ఈశ్వరయ్య ఎన్నో పోరాటాల్లో కీలకంగా వ్యవహరించారు. రామకృష్ణ, ఈశ్వరయ్యకు నా అభినందనలు. ప్రజల కోసం, ప్రజల పక్షాన మా పోరాటం కొనసాగుతుంది.' అని రాజా తెలిపారు.

కడప జిల్లాకి చెందిన ఈశ్వరయ్య విద్యార్థి దశ నుంచి ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్, ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ రైతు సంఘం వంటి సంస్థల్లో కీలక పాత్రలు పోషించారు. ఏపీ విభజన తర్వాత సీపీఐ పార్టీలో ఈశ్వరయ్య అనేక ముఖ్య బాధ్యతలు నిర్వహించారు. ముప్పల నాగేశ్వరరావు వంటి పోటీదారులు మద్దతు తెలపడంతో ఈ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ ఎన్నిక ఏపీ సీపీఐలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సందర్భంగా ఈశ్వరయ్యకు సీపీఐ నేతలు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నారు.



# జగన్ లేకపోవడంతో ఘనంగా దీపావళి

**ప్రజల్లో అభివృద్ధి కోసం తపన..వైకాపా శ్రేణుల్ల నిరాశ**

**తెలుగుదేశం సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావు**



ఎన్ని కుట్రలు పన్నినా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఇక ఆగదనే నమ్మకం ప్రజల్లో కనిపించిందని గురజాల ఎమ్మెల్యే, తెలుగుదేశం సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. తమ పార్టీకి, తమకు ఇక రాజకీయ భవిష్యత్తు లేదనే ఆందోళన వైసీపీ నేతల మాటల్లో కనిపిస్తోందని తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ..ఎన్నికల్లో ప్రజలు అడ్డంగా నరికారు కాబట్టే 151నుంచి 11కు వచ్చారని గ్రహించాలని హితవుపలికారు. ఇంకా రఫా రపా అంటూ విర్రవీగితే వచ్చేసారి ఆ 11 కూడా మిగలవని హెచ్చరించారు. రాష్ట్రాన్ని ఐదేళ్లు పట్టి పీడించిన భూతం లేనందుకు రాష్ట్ర ప్రజలు రెట్టింపు ఉత్సాహంతో దీపావళి జరుపుకున్నారనియరపతినేని శ్రీనివాసరావు అన్నారు.అధికారం కోసం, ధనదాహం కోసం తల్లి, చెల్లితో పాటు ఎవరి మధ్య అయినా చిచ్చు పెట్టేందుకు జగన్ వెనుకాడరని విమర్శలు గుప్పించారు. ఆంధ్రప్రదేశ్‌పైనా, అమరావతి పైనా విషం చిమ్మటం ఇకనైనా మానుకోకుంటే వైసీపీకి మళ్లీ చావుదెబ్బ తప్పదని యరపతినేని శ్రీనివాస్ వార్నింగ్ ఇచ్చారు. రాక్షసుల్లా ప్రవర్తించే వైసీపీ... రాజకీయ పార్టీని కాకుండా, ఓ దొంగల ముఠాని నడుపుతోందని విమర్శించారు. జగన్ కుట్రలను, వైసీపీని ప్రజలు 53 గ్రేడ్ సిమెంట్‌తో పాతరేసి మళ్లీ పైకి లేవకుండా చేశారంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ, జగన్ డీఎన్ఏలోనే విధ్వంసం అనే విషం ఉందన్నారు. ఏ శాస్త్రవేత్త, వైద్యుడు కూడా మందు కనిపెట్టని ఈ విషం వైద్యానికో, ఆపరేషన్‌లతోనో నయమయ్యేది కాదని.. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ప్రజలే వైద్యులు, శాస్త్రవేత్తలుగా మారి వైసీపీ అనే విషం మళ్లీ రాష్ట్రానికి రాకుండా చూడాలని కోరారు. గూగుల్ డేటా సెంటర్ వల్ల వైసీపీ నేతల బిడ్డలు కూడా బాగుపడతారని తెలిసి కూడా విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతల మద్యం కుంభకోణం అంశం నుంచి దృష్టి మళ్లించేందుకే లేని నకిలీ మద్యాన్ని సృష్టించేందుకు కుట్రపన్నారని ఫైర్ అయ్యారు.

# తిరుపతి గోశాలలో గోవుల మృతి

**ఆరోపణలపై వివరణ కోరుతూ భూమనకు నోటీసులు**



వైసీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి తిరుపతి ఎస్వీ వర్సిటీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. శ్రీ వెంకటేశ్వర గో సంరక్షణశాలలో గోవుల మృతిపై భూమన చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ విషయంలోనే ఈ నెల 23న ఉదయం 11 గంటలకు విచారణ హాజరుకావాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. శ్రీ వెంకటేశ్వర గోశాలలోని అధికారుల నిర్లక్ష్యం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే పదుల సంఖ్యలో గోవులు అకాల మరణం చెందాయంటూ ఇటీవల భూమన కరుణాకర్ రెడ్డి విమర్శలు చేశారు. వాటికి సరైన సంరక్షణ, వైద్యం అందించడంలో సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. అయితే, భూమన చేసిన ఈ ఆరోపణలు రాజకీయంగా సంచలనం సృష్టించాయి. మరోవైపు ఆయన చేసిన ఆరోపణలను పలువురు ఖండించారు. ఈ నేపథ్యంలోనే కొందరు భూమనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలోనే చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని, సాక్ష్యాలు చూపాలంటూ భూమనకు నోటీసులు జారీ చేశారు. మరి పోలీసుల విచారణకు భూమన హాజరవుతారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది.

# ప్రజలను, వ్యాపారులను బెదిరించడం పేర్ని లక్ష్యం

**ఏ వ్యాపారం లేకపోయినా కోట్లు ఎలా సంపాదించావ్**
**నానిపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర**



వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని పై మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. 'పేర్ని నానీ.. రెడ్ లైన్ దాటేశావ్... ఇక వదిలిపెట్టం. బందరు అభివృద్ధి చూసి ఓర్వలేక వ్యక్తిగత విమర్శలు చేస్తున్నావు. నాడు ఆర్యవైశ్యులను వేధించి.. నేడు ఆర్యవైశ్యుల రాగం అందుకోవడం సిగ్గుచేటని రవీంద్ర విమర్శించారు. మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడిన మంత్రి.. వైసీపీ నేత పేర్ని నాని మీద తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దశాబ్దాలుగా వ్యాపారం చేసుకునే మా కుటుంబంపై నిందలేస్తే
ఊరుకునేది లేదు.. బందరు ప్రజలకు అన్యాయం చేయాలని చూసినా, అభివృద్ధి అడ్డుకున్నా తగిన బుద్ధి చెబుతాం అంటూ మంత్రి రవీంద్ర వార్నింగ్ ఇచ్చారు. 'పేర్ని నాని రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి ప్రజల్ని, వ్యాపారుల్ని వేధించడమే పనిగా పెట్టుకున్నారు. కొనకళ్ల బుల్లయ్య, తాను కలిసి భూములు కొట్టేశామని చెప్పడానికి పేర్నినాని సిగ్గుపడాలి. నానీ.. దమ్ముంటే రా... రాజకీయంగా బందర్ కు నువ్వేం చేశావో. నేనేం చేశానో తేల్చుకుందాం. పిచ్చి పిచ్చిగా వాగి ప్రజల మధ్య విభేధాలు సృష్టించాలనుకుంటే బుద్ధి చెబుతాం.' అని కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఎలాంటి వ్యాపారాలు లేవని చెప్పుకునే పేర్ని నానికి ఇన్ని వేల కోట్ల ఆస్తులు ఎక్కడి నుండి వచ్చాయి..? అంటూ కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. ముడా భూముల్ని అక్రమంగా తవ్వేసి లక్షల ట్రిప్పుల మట్టి తరలించడం వాస్తవం కాదా..? వీటన్నింటి పై దమ్ముంటే చర్చకు రా.. లేదంటే సైలెంట్ గా ఉండు. అంటూ కొల్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు

# పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం

**అమరవీరుల సంస్మరణలో సిపి శంఖబ్రత బాగ్చి**



పోలీసులు లేని సమాజాన్ని మనం ఊహించలేమని విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చిచెప్పుకొచ్చారు.విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీస్ అమరవీరులకు జిల్లా కలెక్టర్, సీపీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ.. మరణించిన వారికి నివాళిగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటూ వస్తున్నామని గుర్తుచేశారు. సమాజం సురక్షితంగా ఉంది అంటే పోలీసుల కృషి కారణమన్నారు. విపత్తు నిర్వహణ, ఎన్నికల విధి నిర్వహణతో పలు సందర్భాలలో పోలీసులు విశేష సేవలు అందిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో పోలీసుల పని తీరును తప్పక కొనియాడాలన్నారు. విశాఖనగరంలోని బీచ్‌రోడ్డులో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చి, ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. 2025వ సంవత్సరంలో దేశవ్యాప్తంగా 191 మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేశారని తెలిపారు. పోలీసుల మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఆరోగ్య పరిరక్షణ కోసం విశాఖ పోలీసులకు ప్రతి ఏటా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని సీపీ శంఖబ్రత బాగ్చిపేర్కొన్నారు.

# ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు లక్ష్మీనాయుడు హత్యకేసు విచారణ

**నిందితులను కఠినంగా శిక్షించాలని స్పష్టమైన ఆదేశాలు**
**శాంతిభద్రతలపై సిఎం చంద్రబాబు సీమక్ష**
**నాయుడు కుటుంబానికి రెండెకరాల భూమి..5లక్షల నగదు పరిహారం**



నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన లక్ష్మీనాయుడు హత్యను ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. శాంతిభద్రతలపై సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. మంత్రులు అనిత, నారాయణ, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, కందుకూరు ఎమ్మెల్యే, ఉన్నాతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. లక్ష్మీనాయుడు హత్య ఘటన అమానవీయం, అమానుషమన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి కేసు విచారణ వేగంగా జరిగేలా చూడాలని ఆదేశించారు.గుడ్లూరు మండలం రాళ్లపాడు గ్రామం ఘటనలో చనిపోయిన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబానికి ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుని భార్యకు రెండెకరాల భూమితో పాటు రూ.5 లక్షల నగదు, ఇద్దరు పిల్లలకు రెండెకరాల చొప్పున భూమితో పాటు రూ.5లక్షల నగదు ఫిక్సిడ్ డిపాజిట్ చేయాలని ఆదేశించారు. లక్ష్మీనాయుడి పిల్లల్ని చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకుం టుందన్నారు. కారు దాడిలో గాయపడిన పవన్‌కు 4 ఎకరాలు, రూ.5లక్షల నగదు, భార్గవ్‌కు రూ.3లక్షల పరిహారం అందిస్తామని సీఎం ప్రకటించారు. లక్ష్మీ నాయుడు భార్యకు 2 ఎకరాల భూమి, 5 లక్షల నగదు పరిహారం ప్రకటించింది. లక్ష్మీ నాయుడు పిల్లలను చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం చంద్రబాబు ప్రకటించారు. కారు దాడిలో గాయపడ్డ పవన్, భార్గవ్‌లకు కూడా పరిహారం ఇవ్వనున్నారు. శాంతిభద్రతలపై సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సమీక్షలో మంత్రులు అనిత, నారాయణ సహా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.సమీక్ష సందర్భంగా కందుకూరులో జరిగిన లక్ష్మీనాయుడు హత్యను సీఎం చంద్రబాబు ఖండించారు. ఈ ఘటన అమానుషం, అమానవీయం అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. లక్ష్మీ నాయుడు హత్య కేసు నిందితులకు కఠినంగా శిక్షపడాలని ఆదేశించారు. ప్రత్యేక ట్రైబ్యునల్ ఏర్పాటు చేసి ఈ వ్యవహారంపై వేగంగా దర్యాప్తు చేయాలని మంత్రులకే
చెప్పారు. కారు దాడిలో గాయపడ్డ పవన్, భార్గవ్‌కు కూడా పరిహారం అందించాలని సీఎం చెప్పారు. పవన్‌కు 4 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదుతో పాటు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని సీఎం తెలిపారు. భార్గవ్‌కు రూ.3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు చెల్లించాలని ఆదేశించారు. లక్ష్మీ నాయుడు హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించారు. కోర్టులో కేసు విచారణ కోసం ప్రత్యేక పీపీని నియమించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు.

# గూగుల్ రాకతో విశాఖకు మహర్దశ

**జగన్‌కు గూగుల్ రావడం ఇష్టం లేదు**
**బిజెపి అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్**



గూగుల్ ఎఐ డేటా సెంటర్ ఏర్పాటుతో ప్రపంచం మొత్తం మాట్లాడుకు నే ప్రత్యేక ప్రదేశంగా విశాఖ మారనుందని బిజెపి అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్ అన్నారు. దీనిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ ఇవాళ విశాఖపట్నంలో ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాధవ్ పలు కామెంట్స్ చేశారు. ప్రపంచం మొత్తం మాట్లాడుకునే ప్రత్యేక ప్రదేశంగా విశాఖ మారిందన్న మాధవ్.. విశాఖ గ్లోబల్ కేపిటల్‌గా మారబోతుందని చెప్పారు. గూగుల్ ఎఐ హబ్ విశాఖకు రావడం గొప్ప పరిణామమని చెప్పిన మాధవ్.. ప్రతిపక్షాలు ప్రగతిని ఓర్వలేక మాట్లాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మాధవ్ విమర్శించారు. ప్రియాంక్ ఖర్గే.. స్కెవింజింగ్, పెరసైట్ పదాలు ఉపయోగించడం దారుణమని మాధవ్ అన్నారు. వైసీపీ విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటును స్వాగతించడం లేదన్నారు. జగన్మోహన్ రెడ్డికి విశాఖకు గూగుల్ పెట్టుబడులు రావడం ఇష్టంలేదనిపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. 'గూగుల్‌ను స్వాగతిస్తూ జగన్ కనీసం ఒక్క ట్వీట్ కూడా చేయలేదు. గూగుల్ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తుంటే వైసీపీ ఎందుకు స్వాగతించడం లేదో సమాధానం చెప్పాలి. ప్రపంచంలో దిగ్గజ సంస్థలకు 40 శాతం సర్వీస్ ప్రొవైడర్లుగా తెలుగువారు ఉన్నారు. విశాఖ కేంద్రంగా యువతకు మంచి అవకాశాలు రాబోతున్నాయి. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పెట్టుబడులు పెద్ద మొత్తంలో వస్తున్నాయి. సెమి కండక్టర్స్ కు ఏపి కేపిటల్ గా మారబోతుంది. గూగుల్.. అమెరికా వెలుపల పెద్ద
మొత్తంలో విశాఖలోనే పెట్టుబడులు పెడుతోంది. విశాఖలో 1.3 లక్షల కోట్లతో గూగుల్ అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేస్తుంది. విశాఖలో నూతన శకం ప్రారంభం కాబోతుంది. ఇప్పటికే సీపీ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ లాండింగ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసుకున్నాము.' అని మాధవ్ చెప్పారు.

# మహిళా సాధికారతకు చంద్రబాబ కృషి

**శక్తి యాప్‌తో మహిళల భద్రతకు పెద్దపీట**
**పోలీస్ అమరవీరుల సంస్మరణలో హోంమంత్రి అనిత**

మహిళా సాధికారత, రక్షణ కోసం సీఎం చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అందులో భాగంగా శక్తి యాప్‌ను తీసుకు వచ్చామన్నారు. మంగళవారం పోలీసుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ అమర వీరులకు హోం మంత్రి అనిత ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్ సమర్థవంతంగా పని చేస్తుందన్నారు. ఆపరేషన్ సేఫ్ పేరిట విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు చర్యలు చేపట్టామన్నారు.
సైబర్ స్టేషన్ల ఏర్పాటు.. సీసీ కెమెరాలు, డ్రోన్లు సైతం ఏర్పాటు చేశామని వివరించారు. రాష్ట్ర ప్రజల భద్రత కోసం సీఎం చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న చర్యలపై హోమ్ మంత్రి అనిత ప్రశంసలు కురిపించారు. అంతకు ముందు పోలీస్ అమరవీరులకు సీఎం చంద్రబాబు నాయుడు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతోపాటు పలువురు పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.



# భీమవరం డీఎస్పీ జయసూర్యపై నివేదిక

**తరచూ సివిల్ వివాదాల్లో తలదూర్చడంపై ఆగ్రహం**

**ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిని డిప్యూటి సిఎం పవన్**

భీమవరం డీఎస్పీ జయసూర్య వ్యవహారాలపై పశ్చిమ గోదావరి ఎస్పీతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్చించారు. సివిల్ తగాదాల్లో తలదూరుస్తున్న డిఎస్పీపై నివేదిక ఇవ్వాలని ఎస్పీని ఆదేశించారు. డీఎస్పీ జయసూర్యపై పవన్ కళ్యాణ్‌కు తరచూ ఫిర్యాదులు వెళ్లాయి. పేకాట శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాలలో జయసూర్య జోక్యం చేసుకొంటున్నారని, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేరు వాడుతున్నట్లు పవన్‌కు ఫిర్యాదులు వచ్చాయి.

ఈ అంశంపై వెంటనే చర్యలు ఉపక్రమించారు పవన్. పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో దీనిపై ఫోన్‌లో చర్చించారు. డీఎస్పీకి సంబంధించిన వ్యవహారంపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డీఎస్పీ జయసూర్యపై వచ్చిన ఫిర్యాదుల విషయాన్ని ప్రస్తావించి అతడి వ్యవహారశైలిపై నివేదిక పంపించాలని ఎస్పీకి పవన్ ఆదేశాలు జారీ చేశారు.అసాంఘిక వ్యవహారాలకు డీఎస్పీ స్థాయి అధికారి అండగా ఉండటాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు. పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలని ఎస్పీకి ఉపముఖ్యమంత్రి సూచించారు. ఇలాంటి వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. ప్రజలందరినీ సమదృష్టితో చూసి శాంతి భద్రతలను పరిరక్షించాలని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీకి పవన్ కళ్యాణ్ ఫోన్‌లో ఆదేశాలు జారీ చేశారు.

30PJ_MAIN5,6,7,8_Layout 1 10/22/2025 7:14 AM Page 3





# ఆరోగ్యం

## దీపావళి తర్వాత కడుపు ఉబ్బరంగా అనిపిస్తుందా?

# ఈ హెల్తీ డ్రింక్ తాగితే చాలు..!



దేశవ్యాప్తంగా దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రత్యేక పూజలు, క్రాకర్లు కాల్చడం తోపాటు, పిండి వంటల విందులతో జనం ఎంతో సందడి చేశారు. అయితే, పండుగ కావడంతో చాలా మంది ఇష్టమైన స్వీట్లతో పాటు అన్నీ రకాల వంటలను ఫుల్‌గా లాగించేసి ఇప్పుడు కడుపు ఉబ్బరం సమస్యతో ఇబ్బంది పడుతుంటారు. మీరు కూడా అలానే కడపు నొప్పి సమస్యతో ఇబ్బంది పడుతున్నారా? ఈ హెల్తీ డ్రింక్ మీకు ఉపశమనం కలిగిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నిమ్మకాయ-కొబ్బరి నీరు కలిపి తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ మిశ్రమంలో ఉండే ఎలక్ట్రోలైట్స్, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

**నిమ్మకాయ-కొబ్బరి నీటి ప్రయోజనాలు:**

**శరీరానికి హైడ్రేషన్:** కొబ్బరి నీటిలోని అధిక నీటి శాతం, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం వంటి ఎలక్ట్రోలైట్లు శరీరాన్ని త్వరగా రీహైడ్రేట్ చేస్తాయి.

**రోగనిరోధక శక్తి పెరుగుదల:** నిమ్మకాయలో ఉండే విటమిన్ సి, కొబ్బరి నీటితో కలిసి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది.

**చర్మ ఆరోగ్యం:** ఈ పానీయంలోని యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

**జీర్ణక్రియ మెరుగుదల:** కొబ్బరి నీరు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

బరువు తగ్గడంలో సహాయం: కొబ్బరి నీటిలో సహజంగా చక్కెరలు ఉంటాయి కానీ, సోడాలు వంటి ఇతర పానీయాల కంటే కేలరీలు తక్కువగా ఉంటాయి, కాబట్టి ఇది బరువు నియంత్రణకు సహాయపడుతుంది.

**శరీరంలోని మంట తగ్గుదల:** కొబ్బరి నీరు, నిమ్మకాయ రెండింటిలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు శరీరంలోని మంటను తగ్గించడంలో సహాయపడతాయి.

## ఆ కడుపునొప్పికి ఏమిటీ ఉపశమనం..

పీరియడ్స్ సమయంలో కడుపు నొప్పి సాధారణంగా ఎదురయ్యే సమస్య. ఈ సమయంలో తీసుకునే ఆహారం తేలికగా జీర్ణమయ్యేలా, శక్తిని అందించేలా ఉండటం చాలా ముఖ్యం. గోరువెచ్చని పాలు లేదా వేడి నీరు తాగడం ఉపశమనం ఇస్తుంది. బొప్పాయి, ద్రాక్ష, బత్తాయి లాంటి పండ్లు విటమిన్లు, ఖనిజాలు అందిస్తాయి. ఐరన్, క్యాల్షియం ఉన్న ఆహారాలు అంటే పాలకూర, గోంగూర, పెసరపప్పు లాంటి వాటిని తీసుకోవడం మంచిది. చల్లని పానీయాలు, ఎక్కువ మసాలా, వేయించిన పదార్థాలను దూరంగా ఉంచాలి. ఉప్పు, చక్కెర అధికంగా ఉండే పదార్థాలు కడుపు ఉబ్బరాన్ని పెంచడంతో పాటు నొప్పిని పెంచే అవకాశం ఉంది. కాబట్టి వాటికీ దూరంగా ఉండాలి. తేలికగా జీర్ణమయ్యే సూప్‌లు, రాగి జావ, కూరగాయలతో చేసిన ఉప్మా, గోధుమ రొట్టెలు, అన్నం లాంటివి తినడం శరీరానికి సౌకర్యాన్ని ఇస్తాయి. అలాగే గోరువెచ్చని నీటితో పొత్తి కడుపుపై కాపడం పెట్టుకోవడం, తగినంత విశ్రాంతి తీసుకోవడం, తక్కువ ఒత్తిడి ఉండేలా చూసుకోవడం కడుపు నొప్పి తగ్గించడంలో సహాయపడతాయి.

ఇంట్లో అందరి ఆరోగ్యంపై ఉన్న శ్రద్ధ తమ ఆరోగ్యంపై పెట్టకపోవడం వల్ల మహిళలు తెలియకుండా అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటారు. ఉదయాన్నే ఇంటి పని మొదలు పెట్టి సమయాభావం వల్ల అల్పాహారాన్ని నిర్లక్ష్యం చేయడం లేదా చాలా తక్కువగా తీసుకోవడం వల్ల నీరసం వేస్తుంది. అంతేకాక మధ్యాహ్న భోజన సమయానికి బాగా ఎక్కువగా ఆకలి వేస్తుంది. గృహిణులు, ఇంట్లో నుండే పని చేసేవారు దీనివల్ల మధ్యాహ్నం అధిక క్యాలరీలు తీసుకుంటారు. తిన్న వెంటనే అలసటతో నిద్రకు ఉపక్రమించే అవకాశం ఉంది. ఇది మంచిది కాదు. ఈ పరిస్థితి రాకుండా ఉండాలంటే ఉదయం పూట సమయం తక్కువగా ఉంటే, తేలికగా తినడానికి వీలయ్యే ఉడికించిన గుడ్లు, పండ్లు, పాలు లేదా పెరుగు లాంటివి తీసుకుంటే మంచిది. అల్పాహారానికి, మధ్యాహ్నం భోజనానికి మధ్యలో వీలైనంత ఎక్కువ నీళ్లు తాగాలి. మధ్యాహ్నం భోజనంలో అన్నం, కూర, పప్పుతో పాటు కొద్దిగా క్యారెట్, కీరా, టమాటా లాంటి పచ్చి కూరలు కొద్దిగా తీసుకొని అన్నం మోతాదును తగ్గిస్తే మంచిది. సాయంత్రం ఐదు ఆరు గంటల ప్రాంతంలో గ్లాసు మజ్జిగ, కొద్దిగా మొలకెత్తిన గింజలు లేదా ఏవైనా పండ్లు తీసుకుంటే పోషకాలు విరివిగా దొరుకుతాయి. ఇలా సమయానికి తగినంత పోషకాహారం తీసుకోవడం వల్ల రోజంతా ఉత్సాహంగా ఉంటారు. రోజులో కాసేపు ఎండలో గడపడం వల్ల శరీరానికి అవసరమైన విటమిన్ డీ అంది ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండడానికి తోడ్పడుతుంది.



## శరీరంలో ప్రోటీన్ లోపానికి కారణమేమిటి?

# దీన్ని లక్షణాలు ఏంటో తెలుసా?

మన శరీర పెరుగుదల, అభివృద్ధికి ప్రోటీన్ ఒక ముఖ్యమైన పోషకం. దీని లోపం అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. దాని ప్రధాన లక్షణాల గురించి ఆరోగ్య నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం..

శరీరానికి అత్యంత అవసరమైన పోషకాలలో ప్రోటీన్ ఒకటి. ఇది మన కండరాలు, చర్మం, జుట్టు, గోర్లు, ఎముకల బలాన్ని కాపాడుతుంది. ఇది శరీర కణజాలాలను మరమ్మతు చేస్తుంది. కొత్త కణాలను సృష్టించడంలో సహాయపడుతుంది. హార్మోన్లు, ఎంజైమ్‌లు, అనేక ఇతర ముఖ్యమైన రసాయనాల ఉత్పత్తిలో కూడా ప్రోటీన్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే, ఒక వ్యక్తి సమతుల్య ఆహారం తీసుకోనప్పుడు లేదా ఎక్కువ కాలం కార్బోహైడ్రేట్లు, కొవ్వులను మాత్రమే తీసుకున్నప్పుడు ప్రోటీన్ లోపం సాధారణంగా సంభవిస్తుంది. ప్రోటీన్ లోపం శరీరాన్ని బలహీనపరుస్తుంది. రక్తహీనత, చర్మ వ్యాధులు, హార్మోన్ల అసమతుల్యత వంటి సమస్యలకు దారితీస్తుంది. దీర్ఘకాలిక లోపం రోగనిరోధక శక్తిని కూడా బలహీనపరుస్తుంది, శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటం కష్టతరం చేస్తుంది.

**ప్రోటీన్ లోపం లక్షణాలు ఏమిటి?**

ప్రోటీన్ లోపం అనేక స్పష్టమైన లక్షణాలను కలిగి ఉంటుందని ఆరోగ్య నిపుణులు వివరిస్తున్నారు. నిరంతరం అలసట, బలహీనత ఉంటుంది. జుట్టు రాలడం ప్రారంభమవుతుంది, గోర్లు పెళుసుగా మారుతాయి, చర్మం నిస్తేజంగా మారుతుంది. పిల్లలలో పెరుగుదల మందగించడం, బరువు తగ్గడం లేదా ఏకాగ్రత లేకపోవడం కూడా ప్రోటీన్ లోపం సంకేతాలు. తీవ్రమైన సందర్భాల్లో కండరాల క్షీణత, తరచుగా ఇన్ఫెక్షన్లు వంటి సమస్యలు సంభవించవచ్చు. ఇంకా, గాయం మానడంలో ఆలస్యం, రోగనిరోధక శక్తి తగ్గడం, తరచుగా మానసిక స్థితిలో మార్పులు కూడా ప్రోటీన్ లోపం లక్షణాలు. వెంటనే పరిష్కరించకపోతే, ఈ పరిస్థితి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.

**ఏం చేయాలి?**

మీ రోజువారీ ఆహారంలో పప్పుధాన్యాలు, కిడ్నీ బీన్స్, చికపీస్, పనీర్, గుడ్లు, పాలు, సోయా వంటి ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలను చేర్చుకోండి.

మాంసాహారులకు చేపలు, చికెన్ మంచి వనరులు.

అవసరమైతే, డాక్టర్ సలహా మేరకు ప్రోటీన్ సప్లిమెంట్లను తీసుకోండి.

పిల్లలకు, వృద్ధులకు సమతుల్య ఆహారం ఇవ్వడం మర్చిపోవద్దు.

జీర్ణక్రియ మెరుగ్గా ఉండటానికి తగినంత నీరు తాగాలి.

## కాంటాక్ట్ లేన్స్‌ను వాడతారా? ఈ పొరపాట్లతో చూపునకు ముప్పు



కళ్లద్దాలను ఇష్టపడని ప్రతి ఒక్కరూ ఏదోక సందర్భంలో కాంటాక్ట్ లెన్స్‌ను ఎంచుకుంటారు. అయితే, సరైన జాగ్రత్తలు పాటించకపోతే కాంటాక్ట్ లెన్స్ వల్ల కంటి చూపును కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటో వైద్యులు సవివరంగా చెబుతున్నారు. మరి ఇవేమిటో తెలుసుకుందాం పదండి

కాంటాక్ట్ లెన్స్ వాడేవారికి మైక్రోబియల్ కెరాటైటిస్‌తో ముప్పు పొంచి ఉంటుంది. ఇది కార్నియాకు సోకే ఇన్ఫెక్షన్. దీని వల్ల ఒక్కోసారి కంటి చూపు కోల్పోవాల్సి వస్తుంది.

వైద్యులు చెప్పేదాని ప్రకారం, లెన్స్‌ను సరిగా శుభ్రపరుచుకోకపోతే బ్యాక్టీరియా, ఫంగస్, అమీబా లాంటి హానికారక సూక్ష్మక్రిములు వాటిపై చేరతాయి. ఇక కంట్లో లెన్స్ పెట్టుకునేటప్పుడు లేదా తీసేటప్పుడు కార్నియాపై సహజసిద్ధంగా ఉండే రక్షణ పొరకు సూక్ష్మస్థాయిలో గాయాలు అయ్యే అవకాశం ఉంది. ఇలాంటి సమయాల్లో లెన్స్‌పై ఉన్న హానికారక క్రిములు కంటిలోకి చేరి ఇన్‌ఫెక్షన్ కలుగ జేసే అవకాశం ఉంది.

**లెన్స్‌ను వాడేటప్పుడు చేయకూడని పొరపాట్లు**

చేతులు శుభ్రపరుచుకోకుండా లెన్స్‌ను తాకకూడదు. అలాగే పాత క్లీనింగ్ సొల్యూషన్స్‌ను మళ్లీ మళ్లీ వాడకూడదు.

కాంటాక్ట్ లెన్స్‌ను ధరించి రాత్రిళ్లు నిద్రపోతే కార్నియాకు ఆక్సిజన్ సరఫరా తగ్గుతుంది. దీంతో, ఇన్‌ఫెక్షన్ ముప్పు పెరుగుతుంది. కళ్లు పొడిబారిపోతాయి.

స్విమ్మింగ్ చేసేటప్పుడు లేదా స్నానం చేసేటప్పుడు కాంటాక్ట్ లెన్స్ ధరించకూడదు. ఇలాంటి సందర్భాల్లో నీటిలోని బ్యాక్టీరియాతో ఇన్‌ఫెక్షన్లు కలుగుతాయి.

ఎక్కువ సేపు కాంటాక్ట్ లెన్స్‌ను వాడితే వాటిపై పేరుకునే బ్యాక్టీరియా వల్ల కంటి ఇన్‌ఫెక్షన్ ముప్పు పెరుగుతుంది.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి


కాంటాక్ట్ లెన్స్‌ను తాకే ముందు ప్రతిసారీ చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.

తాజా డిస్‌ఇన్‌ఫెక్టెంట్ సొల్యూషన్‌తోనే లెన్స్‌ను శుభ్రపరచాలి.

రాత్రి నిద్రకు ఉపక్రమించే ముందు తప్పనిసరిగా కాంటాక్ట్ లెన్స్‌ను తొలగించాలి

కంటి వైద్యుల సూచనల మేరకు పాత కాంటాక్ట్ లెన్స్‌ను పారేసి కొత్త వాటిని తీసుకోవాలి. ఇన్‌ఫెక్షన్‌లను ముందుగానే పసిగట్టేందుకు క్రమం తప్పకుండా కంటి చెకప్‌లు చేయించుకోవాలి.

## మీకు థైరాయిడ్ ఉందా..? అయితే ఇవి అసలు తినకండి..




థైరాయిడ్ సమస్య ఉన్నవాళ్లు బ్రోకలి, క్యాబేజీ, కాలీఫ్లవర్.. తదితర ఆహారాలు అసలు తినకూడదని వైద్యులు చెబుతున్నారు. అలాగే థైరాయిడ్ సమస్యతో బాధపడేవాళ్లు సోయా తదితర ఆహారాలు హార్మోన్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తాయని అంటున్నారు.

ప్రస్తుతం ఉన్న సమాజంలో థైరాయిడ్ సమస్య అధికమవుతుంది. చిన్న, పెద్ద అని తేడా లేకుండా థైరాయిడ్ అందిరిని పట్టి వేధిస్తోంది. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, బిజీ లైఫ్, శారీరక శ్రమ లేకపోవడం, ఒత్తిడి, పని భారం.. వల్ల థైరాయిడ్ సమస్య వస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అయితే మగవారితో పోల్చితే మహిళల్లో ఈ సమస్య అధికంగా ఉంటుందని చెబుతున్నారు. దీని వల్ల మహిళలు అనేక ఇబ్బందులు పడుతుంటారు. పీరియడ్స్ సరిగ్గా రాకపోవడం, బరువు పెరగడం లాంటి ఆరోగ్య సమస్యలు వారిని నిత్యం వెంటాడుతుంటాయని నిపుణులు చెప్తున్నారు.

థైరాయిడ్ సమస్య ఉన్నవాళ్లు బ్రోకలి, క్యాబేజీ, కాలీఫ్లవర్.. తదితర ఆహారాలు అసలు తినకూడదని వైద్యులు చెబుతున్నారు. అలాగే థైరాయిడ్ సమస్యతో బాధపడేవాళ్లు సోయా తదితర ఆహారాలు హార్మోన్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తాయని అంటున్నారు. సోయాలోని ఐసోఫ్లేవన్స్ థైరాయిడ్ గ్రంథి పనితీరుకు ఆటంకం కలిగిస్తాయని ఆరోగ్య నిపుణులు పేర్కొన్నారు. అలాగే.. చక్కెర మోతాదు అధికంగా ఉన్న ఆహారం తింటే థైరాయిడ్ పనితీరులో హెచ్చుతగ్గులు జరిగి ఈ సమస్య అధికం అవుతుందని వైద్యులు వివరిస్తున్నారు.

థైరాయిడ్‌తో బాధపడేవాళ్లు మద్యం సేవించడం ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు. ఆల్కహాల్.. థైరాయిడ్‌పై తీవ్ర ప్రభావం చూపుతుందని సమస్య మరింత తీవ్రతరం అవుతుందని హెచ్చరిస్తున్నారు. అలాగే.. టీ, కాఫీలు అధికంగా తీసుకోవడం మంచిది కాదని చెబుతున్నారు. ఫ్యాట్ అధికంగా ఉన్న ఆహారం కారణంగా థైరాయిడ్ ట్యాబ్లెట్స్ వాడుతున్నవారిపై ప్రభావం ఉంటుందని వైద్యులు అంటున్నారు. అయితే.. గుడ్లు, బాదం, సన్ ఫ్లవర్ గింజలు, వేరుసెనగలు, పండ్లు, తాజా కూరగాయలు, మిల్లెట్స్, గోధుమ రొట్టెలు తినొచ్చని వైద్యులు వివరించారు. అలాగే ప్రతిరోజూ సరిపడా నీరు తాగడం, వ్యాయామం చేయడం ద్వారా థైరాయిడ్ సమస్య నియంత్రణలోకి వస్తుందని వైద్యులు వెల్లడించారు.





30PJ_MAIN5,6,7,8_Layout 1 10/22/2025 7:14 AM Page 4



# ట్రోఫీ ఇవ్వని నఖ్వీ.. వార్నింగ్ ఇచ్చిన బీసీసీఐ



టీమ్‌ఇండియా ఆసియా కప్ విజేతగా నిలిచి 20 రోజులు దాటింది. అయితే, ఇప్పటికీ ట్రోఫీతోపాటు మెడల్స్.. భారత జట్టు చేతికి రాలేదు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఏసీసీ చీఫ్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ ఛైర్మన్‌గా ఉన్న మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా వాటిని తీసుకొనేందుకు భారత క్రికెటర్లు నిరాకరించారు. దీంతో ట్రోఫీ, మెడల్స్‌ను తనతోపాటు నఖ్వీ తీసుకెళ్లిపోయారు. నఖ్వీ వ్యవహరిస్తున్న తీరుపై సీరియస్‌గా ఉన్న బీసీసీఐ ఆసియా కప్ ఫైనల్ ముగిసిన రెండ్రోజుల తర్వాత జరిగిన ఏసీసీ ఏజీఎం సమావేశంలో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది తాజాగా నఖ్వీకి బీసీసీఐ గట్టి వార్నింగ్ ఇచ్చింది. ట్రోఫీని సరైన పద్ధతిలో అప్పగించాలని, లేకపోతే ఐసీసీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు అధికారిక ఇ-మెయిల్ పంపింది. ఏసీసీ చీఫ్ నుంచి ప్రతిస్పందన కోసం ఎదురుచూస్తున్నామని, ఆయన వైపు నుంచి ఎటువంటి స్పందన రాకపోతే అధికారిక మెయిల్ ద్వారా ఈ విషయాన్ని ఐసీసీకి తెలియజేస్తామని బోర్డు కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా తెలిపారు. ఈ ప్రక్రియలో తాము దశలవారీగా ముందుకు సాగుతున్నామని, ట్రోఫీని భారత్‌కు తీసుకువచ్చేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తామన్నారు. ఏసీసీ కార్యాలయంలో భారత జట్టుకు ట్రోఫీ అందజేయానికి సిద్ధంగా ఉన్నానని నఖ్వీ ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే. పాక్ మంత్రిగా ఉన్న మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా ఎట్టిపరిస్థితుల్లో ట్రోఫీని స్వీకరించబోమని బీసీసీఐ తెగేసి చెప్పింది. ప్రస్తుతం ఆసియా కప్ ట్రోఫీ దుబాయ్‌లోని ఏసీసీ కార్యాలయంలోనే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, తన అనుమతి లేకుండా దాన్ని అక్కడి నుంచి తరలించడం లేదా ఇతరులకు అప్పగించొద్దని అధికారులకు నఖ్వీ ఆదేశాలు జారీ చేశారట.




# రిషబ్ పంత్ వచ్చేస్తున్నాడు.. అది కూడా కెప్టెన్‌గా..

## అనుకున్నదాని కంటే త్వరగానే కోలుకున్న స్టార్ వికెట్ కీపర్..






రిషబ్ పంత్ వచ్చేస్తున్నాడు. ఈ స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ ఇండియ ఎ టీమ్ కెప్టెన్ గా మళ్లీ ఫీల్డ్ లో అడుగుపెడుతున్నాడు. సుమారు మూడు నెలల తర్వాత అతడు మళ్లీ గాయం నుంచి కోలుకొని ఆడబోతున్నట్లు బీసీసీఐ మంగళవారం (అక్టోబర్ 21) వెల్లడించింది.

రిషబ్ పంత్ ఫ్యాన్స్ అందిరికి గుడ్ న్యూస్ చెప్పింది బీసీసీఐ. ఈ వికెట్ కీపర్ బ్యాటర్ త్వరలో తిరిగి రాబోతున్నాడు. అన్ని ఫార్మాట్‌లలో టీమిండియాకు ప్రధాన వికెట్ కీపర్ అయిన రిషబ్ పంత్.. జులైలో మాంచెస్టర్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన 4వ టెస్టులో కాలు విరగ్గొట్టుకున్న విషయం తెలిసిందే. ఆ గాయం నుంచి కోలుకున్న పంత్.. అక్టోబర్ 30 నుంచి సౌతాఫ్రికా ఎ జట్టుతో జరగబోయే రెండు నాలుగురోజుల మ్యాచ్‌లకు ఇండియా ఎ టీమ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

**రిషబ్ పంత్ ఈజ్ బ్యాక్**

ఇండియా, సౌతాఫ్రికా మధ్య వచ్చే నెల 14 నుంచి తొలి టెస్టు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ రెండు నాలుగు రోజుల అనధికారిక టెస్టులు ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. ఈ మ్యాచ్ లలో రిషబ్ పంత్ తనను తాను నిరూపించుకుంటే మళ్లీ టీమిండియాలోకి అడుగుపెడతాడు. ఇక పంత్ రెండు వేర్వేరు స్క్వాడ్‌లను నడిపించనున్నాడు. మొదటి నాలుగు రోజుల మ్యాచ్ బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వేదికగా జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో సాయి సుదర్శన్, ఎన్. జగదీసన్, దేవదత్ పడిక్కల్, రజత్ పటీదార్ వంటి ఆటగాళ్లు పంత్ సారథ్యంలో ఆడనున్నారు. ఇక రెండో నాలుగు రోజుల మ్యాచ్ నవంబర్ 6న అదే వేదికలో జరుగుతుంది. ఇందులో కేఎల్ రాహుల్, ప్రసిద్ధ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్ వంటి నలుగురు ఇంగ్లాండ్‌లో ఆడిన ఆటగాళ్లు కూడా ఈ స్క్వాడ్‌లో ఉన్నారు.

**రిషబ్ పంత్ గాయం, రికవరీ**

ఇంగ్లాండ్‌తో జరిగిన 4వ టెస్టులో క్రిస్ వోక్స్ వేసిన యార్కర్‌కు పంత్ గాయపడ్డాడు. వెంటనే అతన్ని అంబులెన్స్‌లో తీసుకెళ్లారు. కాలు విరిగినప్పటికీ పంత్ తిరిగి బ్యాటింగ్‌కు వచ్చి పోరాడి హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఆ ఇన్నింగ్స్ టీమ్ స్కోర్‌ను పెంచడంలో కీలకమైంది. అయితే గాయం తీవ్రత వల్ల పంత్ ఆ సిరీస్‌లోని చివరి టెస్టుతో పాటు, ఆసియా కప్, స్వదేశంలో వెస్టిండీస్‌తో జరిగిన రెండు టెస్టుల సిరీస్, ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరుగుతున్న పర్యటనకు కూడా దూరంగా వచ్చింది. ఇప్పుడు పంత్ తిరిగి వస్తుండడంతో స్వదేశంలో సౌతాఫ్రికాతో జరగబోయే రెండు టెస్ట్ మ్యాచ్‌లకు అతను కచ్చితంగా టీమ్ లో ఉండే అవకాశం ఉంది. గత నెల రోజుల నుంచి తన కాలుకు ప్లాస్టర్ వేసిన ఫోటోలను, స్టోరీలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ.. కోలుకోవడం ఆలస్యం అవుతోందని పంత్ నిరాశ వ్యక్తం చేశాడు. కానీ అతని పట్టుదల, బీసీసీఐ పర్యవేక్షణలో చేసిన ప్రత్యేక రిహాబ్ ప్రయత్నాలు ఇప్పుడు ఫలించాయి.

పంత్ త్వరగా పూర్తి ఫామ్‌లోకి వచ్చి ఇంగ్లాండ్‌పై చూపించిన ఆటతీరును మళ్లీ కొనసాగించాలని భారత్ ఆశిస్తోంది. లీడ్స్‌లో జరిగిన తొలి టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీలు చేసిన పంత్.. తర్వాతి మూడు టెస్టుల్లో (బర్మింగ్‌హామ్, లార్డ్స్, మాంచెస్టర్) ఒక్కొక్క హాఫ్ సెంచరీలు చేశాడు.

# మూడు ఫార్మాట్‌లకు ముగ్గురు: రిజ్వాన్‌పై వేటు..
# పాకిస్థాన్ కొత్త వన్డే కెప్టెన్‌గా షహీన్ అఫ్రిది




పాకిస్థాన్ క్రికెట్ రోజురోజుకీ దిగజారుతూ వస్తోంది. ఆ జట్టు పసికూన జట్లపై గెలవలేక నానా తంటాలు పడుతుంది. కనీసం సొంతగడ్డపై సిరీస్ గెలవలేక ఆపసోపాలు పడుతుంది. ఫార్మాట్ ఏదైనా పరాజయాలు ఆ జట్టును పలకరిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా వన్డేల్లో పాక్ గెలుపు రుచి చూడక చాలా నెలలు కావొస్తుంది. సొంతగడ్డపై జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో ఒక విజయం కూడా లేకుండా టోర్నీ నుంచి నిష్క్రమించింది. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మహమ్మద్ రిజ్వాన్ ను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి అతని స్థానంలో ఫాస్ట్ బౌలర్ షహీన్ అఫ్రిదిని కొత్త వన్డే కెప్టెన్ గా నియమించింది.

షహీన్ అఫ్రిది పాకిస్థాన్ కొత్త వన్డే కెప్టెన్ గా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు సోమవారం (అక్టోబర్ 20) అధికారికంగా ప్రకటించింది. కెప్టెన్ గా అఫ్రిదికి ఇదే తొలి సిరీస్. రిజ్వాన్ తొలగింపుకు సంబంధించి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఎలాంటి ఎలాంటి కారణం చెప్పలేదు. పాకిస్థాన్ తాము ఆడిన చివరి 9 వన్డేల్లో కేవలం ఒకటి మాత్రమే గెలవడం ఇందుకు కారణం అని తెలుస్తుంది. వాస్తవానికి రిజ్వాన్ కెప్టెన్సీ ప్రారంభంలో పాకిస్థాన్ గొప్పగా ఆరంభించింది. ఆస్ట్రేలియా, జింబాబ్వే, దక్షిణాఫ్రికాలో వరుసగా సిరీస్ లు గెలుచుకుంది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ ముందు నుంచి ఈ వికెట్ కీపర్ కెప్టెన్సీలో పాకిస్థాన్ ఘోరంగా విఫలమవుతూ వచ్చింది. ఓవరాల్ గా రిజ్వాన్ కెప్టెన్సీలో పాకిస్తాన్ ఆడిన 20 మ్యాచ్‌ల్లో కేవలం తొమ్మిది మ్యాచ్‌ల్లో మాత్రమే గెలిచింది. మెన్ ఇన్ గ్రీన్ జట్టు ఇప్పుడు అఫ్రిది నాయకత్వంలో ఎలా ఆడుతుందో ఆసక్తికరంగా మారింది. వన్డేల్లో కెప్టెన్ పగ్గాలు చేపట్టడం ఇదే తొలిసారి అయినా పాకిస్థాన్ టీ20 జట్టుకు ఈ పేసర్ కెప్టెన్సీ చేశాడు. 2024 ప్రారంభంలో న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌ను పాకిస్థాన్ 1-4 తేడాతో కోల్పోయింది. సౌతాఫ్రికాతో జరగబోయే వన్డే సిరీస్ నుంచి అఫ్రిది వన్డే కెప్టెన్ బాధ్యతలు చేపట్టనున్నాడు. టెస్టుల్లో షాన్ మసూద్.. టీ20 సల్మాన్ అలీ అఘా కెప్టెన్ లుగా కొనసాగుతున్నారు.



# బాక్సాఫీస్ వద్ద కిరణ్ అబ్బవరం రచ్చ.. 'కె-ర్యాంప్' కలెక్షన్స్ ఎంతంటే?

ఈ దీపావళికి తెలుగులో నాలుగు సినిమాలు రిలీజ్ అయ్యాయి. వాటిలో చివరి చిత్రంగా ఈ నెల 18న 'కె-ర్యాంప్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన ఈ చిత్రం తొలి రోజే పాజిటివ్ టాక్‌ని సంపాదించుకుంది. దీంతో ఈ మూవీ కలెక్షన్స్ భారీగా పెరిగాయి. ఈ సినిమా రిలీజైన 3 రోజుల్లోనే 17.5 కోట్ల రూపాయల వసూళ్లను అందుకుని బ్రేక్ ఈవెన్ సాధించినట్లు మెకర్స్ తెలిపారు. రిలీజైన 3 రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ అందుకోవడం ఈ సినిమా సక్సెస్ ను ప్రూవ్ చేస్తోంది.

'మా చిత్రానికి పాజిటివ్ మౌత్ టాక్ తో రోజు రోజుకూ కలెక్షన్స్ పెరుగుతున్నాయి. సిటీస్ తో పాటు బీ, సీ సెంటర్స్ లోనూ థియేటర్స్ హౌస్ ఫుల్స్ అవుతున్నాయి. యూత్ తో పాటు ఫ్యామిలీ ప్రేక్షకులు సినిమాను ఎంజాయ్ చేస్తున్నారు' మేకర్స్ తెలిపారు.

ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మించారు. జైన్స్ నాని దర్శకత్వం వహించారు. యుక్తి తరేజా హీరోయిన్ గా నటించింది.

# లావణ్య త్రిపాఠి క్రైమ్ థ్రిల్లర్.. సడన్‌గా ఓటీటీకి!

మెగా కోడలు లావణ్య త్రిపాఠి హీరోయిన్‌గా నటించిన చిత్రం టన్నెల్. కోలీవుడ్ హీరో అథర్వా మురళి సరసన ఈ చిత్రంలో కనిపించింది. తమిళంలో తనల్ పేరుతో ఈ మూవీని తెరకెక్కించారు. సెప్టెంబర్ 19న థియేటర్లలో రిలీజైన ఈ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద పెద్దగా రాణించలేకపోయింది. ఈ మూవీకి రవీంద్ర మాధవ దర్శకత్వం వహించారు. ఈ సినిమాను లచ్చురామ్ ప్రొడక్షన్స్‌పై ఎ. రాజు నాయక్ తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఈ క్రైమ్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రంలో అథర్వ పోలీస్ ఆఫీసర్‌గా నటించారు. అశ్విన్ కాకుమాను విలన్‌గా మెప్పించారు. తాజాగా ఈ చిత్రం నెల రోజులైనా కాకముందే ఎలాంటి ప్రకటన లేకుండానే ఓటీటీకి వచ్చేసింది. ఈ రోజు సాయంత్రం ఆరు గంటల నుంచే అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లో అందుబాటులోకి వచ్చేసింది. క్రూరమైన హత్యలకు పాల్పడుతున్న ఓ సైకోను పోలీసులు ఎలా పట్టుకున్నారు? అనే కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కించారు. కాగా.. ఈ సినిమాకు జస్టిన్ ప్రభాకరన్ సంగీతమందించారు.



# నీ ఏజ్‌కు తగ్గట్లు ఉన్నావా.. రమ్యపై తనూజ ఫైర్




బిగ్‌బాస్ హౌస్ నుంచి భరణి ఎలిమినేట్ అయిపోయిన తర్వాత బాండింగ్స్ గురించి చర్చ పెద్ద ఎత్తున జరిగింది. ఈ క్రమంలో హౌస్‌లోని కంటెస్టెంట్స్ అందరూ చాలా అలెర్ట్ అయిపోయారు. దీంతో 7వ వారం నామినేషన్స్‌లో బిగ్ వార్ కొనసాగింది. ఎలిమినేషన్ ప్రక్రియలో తనూజ -రమ్య మధ్య జరిగిన వార్‌తో పాటు రీతూ-ఆయేషాల మధ్య నడిచన మాటల ఫైర్ కూడా బాగానే పేలింది. ఎలిమినేషన్ రౌండ్‌లో ఇచ్చిన మాట తప్పావంటూ కల్యాణ్‌పై ఇమ్మాన్యేయల్ చేసిన కామెంట్లు ఆసక్తిగానే ఉన్నాయి. ఇలా ఈ వారం బిగ్‌ఫైట్‌తోనే మొదలైంది.

**రీతూ- ఆయేషాలో ఫైర్ బ్రాండ్ ఎవరు**

ఆయేషా వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఐదు వారాల పాటు షో చూసి గేమ్‌లోకి దిగింది. రీతూ, తనూజలనే టార్గెట్ పెట్టుకుని వచ్చినట్లు అర్థం అవుతుంది. తానొక ఫైర్ బ్రాండ్ అనే రీతిలో ఆట మొదలు పెట్టింది. అయితే, ఈ వారం నామినేషన్‌లో రీతూ గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రేక్షకులను మెప్పించలేదు. కేవలం లవ్‌లు ఆడేందుకే హౌస్‌లోకి వచ్చావని పదేపదే రీతూను టార్గెట్ చేస్తూ ఆయేషా మాట్లాడింది. ఇదంతా బయటున్న ప్రేక్షకులకు కూడా తెలిసిందే. మళ్లీ అదే పాయింట్‌తో నామినేషన్ చేయడం ఆయేషా చేసిన రాంగ్ స్ట్రాటజీ అని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే రీతూ పట్ల చాలా దారుణమైన వ్యాఖ్యలు కూడా చేసింది. అయితే, రీతూ కూడా ఏంతమాత్రం తగ్గలేదు. కౌంటర్‌కు ధీటుగానే సమాధానం చెప్పకుంటూ పోయింది. రీతూ కేవలం లవ్ ట్రాక్‌తో మాత్రమే గేమ్ అడుతుందని చెప్పడవం చాలా రాంగ్.. గతంలో ఆమె చాలా బలంగా టాస్క్‌లు ఆడింది. అమ్మాయిల్లో శ్రీజ తర్వాత అంత గట్టిగా గేమ్స్ ఆడే సత్తా తనకు మాత్రమే ఉందని ఒప్పుకోవాల్సిందే. వీరిద్దరి మధ్య జరిగిన వార్‌లో రీతూనే ఫైర్ బ్రాండ్‌గా నిలిచిందని చెప్పవచ్చు.

**వయసుకు తగ్గట్లు ఉన్నావా.. రమ్యపై తనూజ ఫైర్**

నామినేషన్స్ ప్రక్రియలో మొదట తనూజను టార్గెట్ చేస్తూ రమ్య హీట్ పెంచింది. తనూజ టాప్‌లో ఉందని హైపర్ ఆది కూడా హింట్ ఇచ్చేశాడు. దీంతో ఆమెను టార్గెట్ చేస్తే కాస్త గేమ్ ట్రాక్‌లోకి వచ్చేస్తామనే ప్లాన్‌లో రమ్య ఉంది. అయితే, ఆట చూసే బరిలోకి దిగిన రమ్య పసలేని పాయింట్లతో తనూజను నామినేట్ చేసింది. తనూజ గురించి గత ఐదు వారాలుగా వస్తున్న వాటినే లేవనెత్తి మాట్లాడటం ఆపై తన గురించి బ్యాక్‌బిచ్చింగ్ చేయడం రమ్యకు నష్టాన్ని తెచ్చేలా ఉన్నాయి. నువ్వు ఫస్ట్ వీక్ నుంచి ఇప్పటివరకూ ఒక్క టాస్క్ కూడా ఆడలేదు.. మరోకరి సాయంతో మాత్రమే నిలబడుతున్నావ్ అంటూ తనూజ గురించి రమ్య అంటుంది. కేవలం బాండిగ్స్ కోసం మాత్రమే వచ్చావని, వాటి వల్లే ఇంట్లో ఉంటున్నావని కామెంట్స్ చేసింది. నువ్వు ఇంకా ముసుగులోనే ఉన్నావ్.. దాని నుంచి బయటికిరా.. ఫుల్ డ్రామా క్వీన్‌లా నటిస్తున్నావ్.. అంతా ఫేక్ అంటూ గట్టిగానే రమ్య మాట్లాడింది. తనూజ కూడా అంతే రేంజ్‌లో సమాధానం ఇచ్చింది. నువ్వు నా మాస్క్ గురించి మాట్లాడుతున్నావా అంటూ రమ్యపై తనూజ ఫైర్ అయింది. ముందు నీ మాస్క్ నువ్వు చూసుకో.. కన్ఫెషన్ రూమ్‌లో నువ్వు ఏం అనిపించుకున్నావో అందరికీ తెలుసు. కాస్త వయసుకు తగినట్లు మాట్లాడు. ఫస్ట్ బ్యాక్ బిచ్చింగ్ గురించి మాట్లాడటం ఆపేయ్. అంటూ తనూజ ఫైర్ అయింది. అప్పుడు రమ్య కూడా.. అవును, నీకు ఏజ్ పెరిగింది కానీ బుర్ర పెరగలేదంటూ మాటలు తూలింది. అలా ఇద్దరూ హౌస్‌లో హీట్ పెంచేశారు. రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు అంటూ మాట్లాడిన నువ్వు బ్యాక్ బిచ్చింగ్ గురించి మాట్లాడుతున్నావా అంటూ రమ్యపై తనూజ ఫైర్ అయింది. ఇది బిగ్‌బాస్‌లా లేదు లవర్స్ పార్క్‌లా ఉంది అన్నావ్.. ఎలాంటి మాటలు మాట్లాడుతున్నావో ఒకసారి ఆలోచించుకో.. ఒకరికి మంట పెట్టాలని ఇంకొకరికి కోపం తెప్పించేలా మాట్లాడటానికే ఇక్కడికి వచ్చావా అంటూ రమ్యపై తనూజ ఫైర్ అయింది.

తనూజకు సరైన సమాధానం చెప్పలేక పర్సనల్ అటాక్ చేసేందేకు రమ్య దిగింది. నువ్వు జెలస్ రాణివి.. ఫేక్ పిల్లవి.. ఒకరు వెళ్లిపోయారు ఇంకొకర్ని వెతుక్కోనే పనిలో ఉంటావ్ .. అంటూ రమ్య వేసిన కౌంటర్‌కు తనూజ కూడా గట్టిగానే తిరిగిచ్చేసింది. ఈ హ్యాండ్ ఈ హ్యాండ్ కలిపితేనే క్లాప్స్ కదా.. ఒక్కోసారి రెండు చేతుల క్లాప్ నుంచి వచ్చే శబ్ధం కన్నా ఒక్క చేతితో వేసే విజిల్ గట్టిగా వినిపిస్తుందంటూ.. విజిల్ వేసి మరీ తనూజ బదులిచ్చింది .

**చెయ్ వెయ్ రా.. కల్యాణ్**

తనూజ- కల్యాణ్ గురించి రమ్య చేసిన బ్యాక్‌బిచ్చింగ్‌కు తనూజ ఓపెన్‌గానే సమాధానం ఇచ్చింది. ఏదైనా ఉంటే మాతో చెప్పాలి.. వెనుకచాటు మాటలు ఎందుకంటూ రమ్యను ప్రశ్నించింది. నామినేషన్ టైమ్‌లోనే కళ్యాణ్ దగ్గరికెళ్లి.. ఒరేయ్ ఒకసారి నా భుజం మీద చెయ్ వెయ్ రా.. లాస్ట్ టైమ్ నువ్వు హ్యాండ్ వేయడానికి వస్తే ఛీ తియ్ అని అన్నాను. ఇప్పుడు వేయరా చూద్దాం. ఏమైనా జరగని అంటూ తన తల మీద చెయ్ పెట్టమని కూడా తనూజ కోరుతుంది. ఈ సీన్ బాగా వైరల్ అయింది. తనూజకు బాగా కలిసొచ్చేలా ఈ ఎపిసోడ్ ఉంది. ఫైనల్‌గా ఈ వారం నామినేషన్‌లో తనూజ, రమ్య, కల్యాణ్, రాము, దివ్య, రాము, సంజన, శ్రీనివాస్ సాయి ఉన్నారు.

